సాక్షి 24|7

కామారెడ్డి

సోమవారం 28-8-2017

మత్తడి దూకిన 'పోచారం'



నిండుకుండలా మారిన పోచారం ప్రాజెక్ట్

- 2లో▸

పల్లెబాట

టార్గెట్ -2019



జంగంపల్లిలో మొక్కలు నాటుతున్న మంత్రి పోచారం, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్(ఫైల్)



- జనం మధ్యకు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు
- సీఎం ఆదేశాలను అమలు చేసేందుకు సన్నద్ధం
- అభివృద్ధి పనుల పర్యవేక్షణ ■ ప్రభుత్వ కార్యక్రమాల అమలు ■ రైతు సంఘాల ఏర్పాటు
- రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన ■ అన్నింటిలో భాగస్వాములు కానున్న నేతలు

వచ్చే సార్వత్రిక ఎన్నికల కోసం అధికార పార్టీ కసరత్తు ప్రారంభించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పర్యవేక్షించడం ద్వారా జనానికి మరింత చేరువకావాలని నిర్ణయించింది. జనంలోనే ఉండాలన్న సీఎం ఆదేశాలతో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పల్లెబాట పట్టడానికి సన్నద్ధమవుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును పర్యవేక్షించడం, అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయించడానికి చర్యలు తీసుకోనున్నారు.

– సాక్షి, కామారెడ్డి

- వివరాలు 2లో▸

బతుకమ్మ కానుక

- పండుగ కోసం చీరలు పంపిణీ చేయనున్న సర్కారు
- లబ్ధిదారుల ఎంపిక పూర్తి!
- 18, 19, 20 తేదీల్లో పంపిణీకి రంగం సిద్ధం

జిల్లాలో తెల్ల రేషన్‌కార్డులు
2.46 లక్షలు

18 ఏళ్లు నిండిన మహిళలు
3.31 లక్షలు

మనిషికి, ప్రకృతికి గల అవినాభావ సంబంధాన్ని గుర్తుచేసే పండుగ బతుకమ్మ. తెలంగాణ సంస్కృతిలో ఇది ఒక భాగం. పల్లె అందాలను పోగుచేసి తెలంగాణ గొప్పతనాన్ని చాటిచెప్పేలా పండుగ జరుపుకుంటారు. బతుకమ్మ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులకు చీరలను కానుకగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమం వచ్చేనెల 18న ప్రారంభం కానుంది.

దోమకొండ/బిచ్కుంద

- 2లో▸



9 లోపు రైతు కమిటీల ఏర్పాటు

- షెడ్యూల్ విడుదల చేసిన ప్రభుత్వం
- ఉభయ జిల్లాల బాధ్యతలు మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 9 లోపు గ్రామ, మండల, జిల్లా రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదివారం ఆదేశించింది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కమిటీల ఏర్పాటు బాధ్యతలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి అప్పగించింది. నోడల్ ఆఫీసర్‌గా కలెక్టర్ వ్యవహరించనున్నారు. సెప్టెంబర్ 9వ తేదీలోపు జిల్లా, మండల, గ్రామ రైతు సమన్వయ సమితి కమిటీలను పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. సెప్టెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు అన్ని కమిటీలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా, మండల కమిటీల్లో 24 మంది చొప్పున, గ్రామ కమిటీలో 15 మంది రైతులను సభ్యులుగా చేర్చాలని సూచించారు. రైతు సమన్వయ సమితి కమిటీల ఏర్పాటుకు వ్యవసాయశాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది.

మినీ FOCUS

- వివరాలు 11లో▸

బతుకమ్మ కానుక

దోమకొండ/బిచ్కుంద : బతుకమ్మ పండుగ సందర్భంగా హిందూ మహిళలకు చీరలను పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 ఏళ్లపైబడిన స్త్రీలందరికీ చీరలను అందించనుంది. రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ సందర్భంగా ముస్లింలకు దుస్తులు అందిస్తోంది. అలాగే క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్‌లకూ దుస్తులను పంపిణీ చేస్తోంది. మూడేళ్లుగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. తెలంగాణలో హిందువులకు పెద్ద పండుగ బతుకమ్మ. హిందువులకూ కానుక ఇవ్వాలని భావించిన సర్కారు.. బతుకమ్మ సందర్భంగా మహిళలకు చీరలను ఇవ్వాలని నిర్ణయించింది.

జిల్లాలోని 22 మండలాల్లో 323 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 577 రేషన్‌షాపులు నడుస్తున్నాయి. జిల్లాలో 2.46 లక్షల రేషన్‌కార్డులు ఉండగా.. 18 ఏళ్ల నిండిన మహిళలు 3.31 వేల మంది ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. పారదర్శకంగా అర్హులను ఎంపిక చేయడం కోసం తహసీల్దార్లను నోడల్ అధికారిగా నియమించనున్నారు. అర్హులైన మహిళలను ఎంపిక చేసి గ్రామాల వారీగా జాబితా రూపొందించి పౌరసరఫరాల శాఖ వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నారు. అర్హులకు సెప్టెంబర్ 18, 19, 20 తేదీలలో చీరలను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లాలో నాలుగు స్టాక్ పాయింట్లు....

జిల్లాలో చీరల పంపిణీ కోసం నాలుగు స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేశారు. కామారెడ్డి, బిచ్కుంద, సదాశివనగర్, ఎల్లారెడ్డిలలో అధికారులు స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసి చీరలు నిల్వ చేస్తారు. అక్కడి నుంచి జాబితా ప్రకారం గ్రామాలకు చేర వేస్తారు.

పేదలకు ప్రయోజనం..

తెలంగాణలో ప్రజలంతా జరుపుకునే పండుగ బతుకమ్మ. ఈ పండుగకు మహిళలకు చీరలను అందించాలని ప్రభుత్వ నిర్ణయించడం హర్షనీయం. ఈ నిర్ణయంతో పేద మహిళలకు ప్రయోజనం కలుగుతుంది.

– వీణ, కేజీబీవీ తాత్కాలిక అధ్యాపకురాలు, దోమకొండ

ఏర్పాట్లు చేస్తున్నాం

రాష్ట్ర ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. అర్హుల జాబితాను రూపొందించాం. ఇందులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తున్నాం. వచ్చేనెల 18, 19, 20 తేదీల్లో చీరలను అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

– రమేశ్, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి

మత్తడి దూకిన 'పోచారం'



పోచారం ప్రాజెక్టులో నీటిమట్టాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో దేవేందర్‌రెడ్డి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : పోచారం ప్రాజెక్టు ఆదివారం రాత్రి మత్తడి దూకింది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో లింగంపేట పెద్దవాగు ద్వారా భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. లింగంపేట పెద్దవాగు ద్వారా ఆదివారం 1,396 క్యూసెక్కుల వరదనీరు వస్తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులకు నీరు చేరింది. ప్రాజెక్టులో నీటిమట్టంను ఆదివారం ఎల్లారెడ్డి ఆర్డీవో దేవేందర్ పరిశీలించారు.

జెండా బాలాజీ ఆలయంలో భక్తుల పూజలు

నిజామాబాద్‌కల్చరల్: నగరంలోని శ్రీజెండా బాలాజీ ఆలయంలో కొనసాగుతున్న జెండా జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం, సాయంత్రం వేళల్లో పెద్దసంఖ్యలో భక్తులు జెండాకు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీరాం రవీందర్‌గుప్తా, ప్రధాన అర్చకులు నాగరాజాచారి, భక్తులు పాల్గొన్నారు.

పల్లెబాట

సాక్షి, కామారెడ్డి:

టీఆర్‌ఎస్ పార్టీ 2019 సార్వత్రిక ఎన్నికలపై దృష్టి సారించింది. ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను పూర్తి చేసి ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఆయా ప్రాజెక్టుల పనులను పూర్తి చేయించేందుకు నియోజకవర్గ ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సిద్ధమవుతున్నారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జరిగిన సమావేశంలో టీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ విషయమై దిశానిర్దేశం చేశారు. ఇకపై అందరూ తమతమ నియోజకవర్గాల్లోనే మకాం వేయాల్సిందేనన్న స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో ప్రజాప్రతినిధులు ఆ దిశగా సన్నద్ధమవుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మిషన్ భగీరథ'ను వేగవంతం చేయడానికి క్షేత్ర స్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఇప్పటికే సీఎం కేసీఆర్ ప్రజాప్రతినిధులను ఆదేశించారు. దీంతో జిల్లాకు చెందిన మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇటీవలే హైదరాబాద్‌లోని తన చాంబర్‌లో ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి ఈ పథకంపై సమీక్షించారు. ప్రభుత్వానికి మిషన్ భగీరథ అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు. ఇంటింటికీ నీళ్లవ్వకుంటే ఓట్లు అడగబోమని స్వయంగా సీఎం కేసీఆర్ పలుమార్లు ప్రకటించారు. మిషన్ భగీరథ పథకం పనులు వేగం పుంజుకోవాలంటే ప్రజాప్రతినిధులు తమతమ నియోజకవర్గాల్లో పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఈ పథకాన్ని పర్యవేక్షించేందుకు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు సిద్ధమవుతున్నారు.

రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి ఎకరాకు రూ. 4 వేల చొప్పున అందించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ పథకం అమలుకోసం గ్రామ స్థాయిలో రైతు సంఘాలను, మండల, జిల్లా స్థాయిలలో సమన్వయ సంఘాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందుకోసం సెప్టెంబర్ 1 నుంచి 9 వ తేదీ వరకు రైతుల సమావేశాలను నిర్వహించనున్నారు. వీటిని సమన్వయం చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే.. ఓ రకంగా రైతు సంఘాల్లో టీఆర్‌ఎస్ పార్టీకి చెందినవారికి నాయకత్వ బాధ్యతలు దక్కేలా ఎమ్మెల్యేలు వ్యూహం రూపొందించాల్సి ఉంటుందన్నమాట. గ్రామ సంఘాలను ఎన్నుకున్న అనంతరం మండల, జిల్లాస్థాయి కమిటీలను ఎన్నుకోవాల్సి ఉంటుంది. అన్నిస్థాయిల కమిటీల ఎన్నికలలో ఎమ్మెల్యేలే కీలకం కానున్నారు. అలాగే రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన కోసం సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకు చేపట్టనున్న కార్యక్రమాన్నీ ఎమ్మెల్యేలే పర్యవేక్షించాల్సి ఉంటుంది.

జనంలోనే..

ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్సీలు ఎవరూ హైదరాబాద్‌లో ఉండకూడదని, నియోజకవర్గాల్లో తిరుగుతూ అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాలను పర్యవేక్షిస్తూ నిరంతరం జనంతో మమేకం కావాలని సీఎం కేసీఆర్ ఇటీవల జరిగిన సమావేశంలో ఆదేశించారు. జిల్లాకు చెందిన మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎల్లారెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యేలు ఏనుగు రవీందర్‌రెడ్డి, హన్మంత్ సింధే కొంతకాలంగా స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఎక్కువ సమయం నియోజకవర్గానికే కేటాయిస్తున్నారు. జిల్లా కేంద్రంలో జరిగే సమీక్షలు, ఇతర నియోజకవర్గాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటున్నారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కూడా సొంత నియోజక వర్గంలోనే మకాం వేసి ఉంటున్నారు. ఎమ్మెల్యేలు ఏనుగు రవీందర్‌రెడ్డి, హన్మంత్‌సింధేలు కూడా నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో పాల్గొంటూ వస్తున్నారు. ఇటీవలి కాలంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ కూడా నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. అయితే పూర్తిస్థాయిలో నియోజకవర్గానికి సమయం కేటాయించడం ద్వారా ప్రజలకు మరింత దగ్గర కావాలన్న ఉద్దేశంతో అధికార పార్టీ నేతలు ఉన్నారు.

2019 ఎన్నికలే టార్గెట్

టీఆర్‌ఎస్ అధికారం చేపట్టి మూడేళ్లు దాటింది. ముందస్తు ఎన్నికలకు వెళ్తారన్న ప్రచారమూ ఉంది. ఎలక్షన్ ఇయర్ సమీపిస్తుండడంతో అన్ని పార్టీల్లోనూ ఎన్నికల ఫీవర్ మొదలైంది. ప్రతిపక్షాలు ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు మొదలుపెట్టాయి. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులూ జనానికి అందుబాటులో ఉంటేనే పార్టీకి ప్రయోజనం చేకూరుతుందని సీఎం కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకన్నా ఏడాది ముందుగానే ప్రజల్లోకి వెళ్లడం, ప్రజలతో మమేకం కావడం వల్ల ఎన్నికల్లో లబ్ధిపొందవచ్చని యోచిస్తున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ప్రజాప్రతినిధులు మరింత సమయం నియోజకవర్గానికే కేటాయించడానికి సిద్ధమవుతున్నారు.

కాలేజీ బాసులేరీ?

- పత్తా లేని కళాశాల యాజమాన్యం
- ప్రిన్సిపల్‌తో సహా తప్పుకున్న అధ్యాపకులు, సిబ్బంది
- ప్రశ్నార్థకంగా 150 మంది విద్యార్థుల భవితవ్యం
- కాలేజీ పరిస్థితిపై ముందే హెచ్చరించిన 'సాక్షి'

నిజామాబాద్‌అర్బన్ : హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేట్ కళాశాల ఎలాంటి అనుమతులు లేకుండా జిల్లా కేంద్రంలో బ్రాంచ్ ఏర్పాటు చేసింది. పదో తరగతి పరీక్ష ఫలితాలకు ముందే జోరుగా అడ్మిషన్ల ప్రక్రియ కూడా చేపట్టింది. కార్పొరేట్ కళాశాల, మెరుగైన బోధన అంటూ విద్యార్థులకు గాలం వేసి, పెద్ద సంఖ్యలో చేర్చుకుంది. అయితే, ప్రస్తుతం ఆ కళాశాల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఈ విద్యా సంవత్సరమే నెలకొల్పిన ఈ కాలేజీకి ఇప్పటివరకు అనుమతి లేదు. కళాశాల ప్రారంభమై, విద్యాబోధన కొనసాగుతున్నా అనుమతి లేకపోవడం, సిబ్బందికి వేతనాలు చెల్లించక పోవడం, యజమాన్యం అసలు కళాశాలకే రాకపోవడంతో ఆందోళన మొదలైంది.

విద్యార్థుల పరిస్థితి ఏమిటో..?

కళాశాల ప్రారంభ సమయంలో సుమారు 300 మంది విద్యార్థులు చేరారు. అయితే, విద్యాబోధన, ఇతర సౌకర్యాలు సక్రమంగా లేవని రెండు నెలల వ్యవధిలో పలువురు విద్యార్థులు వెళ్లిపోగా ఆ సంఖ్య 180కి తగ్గిపోయింది. మరో 30 మంది విద్యార్థులు 15 రోజుల క్రితం కళాశాల నుంచి వెళ్లిపోయారు. ప్రస్తుతం 150 మంది విద్యార్థులు హాస్టల్‌లో ఉంటూ, చదువుకుంటున్నారు. అయితే, నెల రోజుల నుంచి యాజమాన్యం కళాశాలకు రాకపోవడం, ప్రిన్సిపల్, అధ్యాపకులకు అందుబాటులో లేకపోవడంతో అనుమానాలు మొదలయ్యాయి. పైగా 3–4 నెలల నుంచి వేతనాలు చెల్లించడ పోవడంతో అవి మరింత బలపడ్డాయి. వేతనాలు చెల్లించాలని కళాశాల ప్రిన్సిపల్ యాజమాన్యానికి ఫోన్ చేస్తే స్పందన రావట్లేదు. ఈ నేపథ్యంలో వేతనాలు ఇవ్వడం లేదని నలుగురు అధ్యాపకులు, పలువురు సిబ్బంది రాజీనామా చేశారు. మూడ్రోజుల క్రితం కళాశాల ప్రిన్సిపల్ రాజీనామా చేసి, వెళ్లిపోయాడు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరో వారం రోజుల్లో ఇంటర్ ఆన్‌లైన్ అడ్మిషన్లు మొదలు కానున్నాయి. ఆలోపు కాలేజీ పరిస్థితులు చక్కబడితే సరి. లేకుంటే, 150 మంది విద్యార్థుల భవిష్యత్తు రోడ్డున పడనుంది. ఇప్పటికే ఆ విద్యార్థులకు సరైన భోజనం అందించడం లేదని తెలిసింది. కాలేజీ యాజమాన్యం స్థానిక క్యాటరింగ్ నిర్వాహకులకు కాంట్రాక్ట్ ఇచ్చింది. అయితే, వారికి కూడా సకాలంలో డబ్బు చెల్లించక పోవడంతో భోజనం సరఫరా నిలిపివేసే ప్రమాదముంది. ఇటీవల భోజనం పెట్టలేదని, తాము వెళ్లి రిక్వెస్ట్ చేస్తే భోజనం సరఫరా చేస్తున్నారని విద్యార్థులు తెలిపారు.

షేర్ హోల్డర్స్‌కూ దొరకని వైనం..

యాజమాన్యం స్థానికంగా కొంతమందికి భాగస్వామ్యం ఇచ్చింది. 18 మంది నుంచి పెట్టుబడిగా తీసుకుంది. ప్రస్తుతం వీరికి డబ్బులు ఇవ్వాల్సి ఉండగా ఇదిగో.. అదిగో అంటూ మూడు నెలలు నెట్టుకొచ్చిన యాజమాన్యం.. ప్రస్తుతం అందుబాటులోకి రావడం లేదు. వారం రోజుల క్రిందట షేర్ హోల్డర్స్ (భాగస్వామ్యం) కళాశాలకు వచ్చి ఆందోళన చేశారు. సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. అయినప్పటికీ యాజమాన్యం తరపున ఎవరూ అందుబాటులోకి రాలేదు. అక్కడ పని చేసే మరికొంత మంది సిబ్బంది యజమాన్యం వచ్చే పరిస్థితి లేదని పేర్కొంటున్నారు.

'సాక్షి' చెప్పిందే నిజమైంది..

సదరు కళాశాల అనుమతులు లేకుండా ప్రవేశాలు చేపట్టడంపై 'సాక్షి' ముందుగానే హెచ్చరించింది. కాలేజీకి అనుమతులు లేకుండానే ప్రవేశాలు చేపడుతుండడం, రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తుండడంపై 'దర్జాగా కార్పొరేట్ దోపిడీ' శీర్షికన 'సాక్షి' మార్చి 30న ప్రత్యేక కథనం ప్రచురించింది. పర్మిషన్ లేకుండా ప్రవేశాలు చేపడితే ఉత్పన్నమయ్యే సమస్యలను ముందుగానే సూచించింది. సాక్షి హెచ్చరించినా, అధికారులు మాత్రం మేల్కొనలేదు. దీంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు కళాశాలలో చేరారు. ఇప్పుడు వారి పరిస్థితి ఏమిటో అధికారులే చెప్పాలి?

మరో రెండు కాలేజీలదీ..

జిల్లా కేంద్రంలో మరో రెండు కళాశాలలు అడ్మిషన్లు చేపట్టి, నిర్వహణ చేపట్టలేక చేతులెత్తేశాయి. గూపన్‌పల్లి వద్ద ఉన్న ఓ ప్రైవేట్ కళాశాల ఈ ఏడాది 46 మంది విద్యార్థులను చేర్చుకుంది. ప్రస్తుతం నిర్వహణ చేపట్టలేక, మరో ప్రైవేట్ కళాశాలలో విలీనం చేసింది. ఖలీల్‌వాడిలోని ఓ ప్రైవేట్ కళాశాల ఈ ఏడాది నిర్వహణ చేపట్టలేక విలీనం చేసింది.

విద్యార్థులకు నష్టం జరగనివ్వం..

నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాల అడ్మిషన్లు నిర్వహించి, అందుబాటులో లేకుండా పోయిందని మా దృష్టికి రాలేదు. వాస్తవానికి సంబంధిత కళాశాలకు అనుమతి లేదు. ఇంకా గడువు ఉంది కాబట్టి అనుమతి తీసుకుంటారని భావిస్తున్నాం. సదరు కళాశాలకు వెళ్లి పరిశీలిస్తాం. యాజమాన్యం అందుబాటులో లేకపోవడం, సిబ్బంది వెళ్లిపోవడం జరిగితే ఏం చేయాలన్నది ఆలోచిస్తాం. విద్యార్థులకు మాత్రం ఎలాంటి నష్టం జరగకుండా చూస్తాం. – ఒడ్డెన్న, జిల్లా ఇంటర్ విద్యాధికారి

ప్రారంభం కాని ఫిజియోథెరపీ

- సేవలకు దూరమవుతున్న పిల్లలు
- జిల్లాస్థాయి అధికారుల అనుమతి కోసం జాప్యం
- ప్రతీవారం నిర్వహించండి: తల్లిదండ్రులు


ఆర్మూర్‌లో ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యురాలు(ఫైల్)

ఆర్మూర్: తెలంగాణ సర్వశిక్షాభియాన్ సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల (వికలాంగులు)కు అందించే ఉచిత ఫిజియోథెరపీ సేవలను ఈ ఏడాది ఇంకా ప్రారంభించకపోవడంతో విద్యార్థులు వైద్య సేవలకు దూరమవుతున్నారు. సర్వ శిక్షాభియాన్ ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం 2011 ఆగస్టులో జిల్లా వ్యాప్తంగా ఫిజియోథెరపీ వైద్య శిబిరాలు ప్రారంభించారు. ముందుగా జిల్లావ్యాప్తంగా 19 పాత మండలాలు ఎనిమిది కొత్త మండలాల్లో ఉన్న విద్యార్థులను గుర్తించారు. వీరికి ఫిజియోథెరపీ ద్వారా చికిత్స చేయించడానికి జిల్లాలో ఎంపిక చేసిన భవిత ప్రత్యేక అవసరాలుగల పిల్ల వనరుల కేంద్రాలతోపాటు అన్ని మండల కేంద్రాలలో ప్రతీ వారం ఎంపిక చేసిన రోజుల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించేవారు. ఉచిత ఫిజియోథెరపీ సేవలకు గాను అవసరమైన అన్ని పరికరాలను జిల్లాలోని అన్ని మండలాలకు ఆరేళ్ల క్రితమే సరఫరా చేశారు. అప్పటి నుంచి ఆయా మండలాల్లో ఎంపిక చేసిన పిల్లల వనరుల కేంద్రాలలో ఫిజియోథెరపీ సేవలను అందించేవారు. సెరిబ్రల్ పాల్సీ తదితర శారీరక వైకల్యంతో బాధపడుతున్న సుమారు 250 మంది పిల్లలను గుర్తించి చికిత్స అందించేవారు. జిల్లావ్యాప్తంగా రిసోర్స్ పర్సన్స్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన వైద్యులు సేవలను అందించేవారు. ఈ పథకం ప్రారంభించిన తొలి రోజుల్లో శిభిరానికి వచ్చే పిల్లలవాడితోపాటు అతని తల్లిదండ్రులకు రవాణా భత్యం కింద రూ.100 చెల్లించే వారు. రాష్ట్ర స్థాయి అధికారుల నిర్ణయం మేరకు నాలుగేళ్లుగా రవాణా భత్యం చెల్లించే ఈ నిబంధనను తొలగించారు.

ప్రారంభం కాని క్యాంపులు

ప్రతీ ఏడాదిలాగే ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఫిజియోథెరపీ క్యాంపులు నిర్వహించాల్సి ఉంది. కానీ విలీన ఉపాధ్యాయులు, సీజీవీలు, ఫిజియోథెరపీ వైద్యుల సేవలను రినివల్ చేయడంలో జరిగిన ఆలస్యం కారణంగా నిజామాబాద్ జిల్లాలో ఫిజియోథెరపీ సేవలను ఇంకా ప్రారంభించలేదు. మరో వైపు ఫిజియోథెరపీ క్యాంపుల నిర్వహణలో జరిగే లోపాలను సరి చేయడంలో అధికారులు ఇప్పటికీ క్యాంపులు ప్రారంభించలేదని తెలుస్తోంది. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడిచిపోయినా అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో వ్యక్తమవుతున్నాయి. పొరుగు జిల్లాల్లో ఇప్పటికే ఫిజియోథెరపీ సేవలను ప్రారంభించడంతో ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ఫిజియోథెరపీ సేవలను ప్రారంభించాలని కోరుతున్నారు.

త్వరలో ప్రారంభిస్తాం

ఫిజియోథెరపీ శిబిరాలను త్వరలో ప్రారంభిస్తాము. సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న పిల్లలకు ఎలాంటి మందులు వాడకుండానే ఫిజియోథెరపీ ద్వారా నయం చేయవచ్చు. అందుకు వారికి క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ వైద్యులు సూచించే వ్యాయామాన్ని చేయించాల్సి ఉంటుంది.

– వినోద్‌రావు, సెక్టోరల్ ఆఫీసర్, నిజామాబాద్

సంతానం లేదని వివాహిత బలవన్మరణం

నిజామాబాద్ రూరల్: సంతానం కలగడం లేదని మనస్థాపం చెందిన ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడింది. మండలంలోని కాలూరు కాలేపల్లి క్యాంపులో ఆదివారం ఈ ఘటన చోటు చేసుకుంది. నిజామాబాద్ రూరల్ ఎస్‌హెచ్‌వో జగదీశ్ కథనం ప్రకారం.. బీహార్‌కు చెందిన అజిత్‌కుమార్, అనూషకుమారి(23)కి నాలుగేళ్ల క్రితం వివాహం జరిగినా, సంతానం కలుగలేదు. బతుకు దెరువు కోసం రెండేళ్ల క్రితం నిజామాబాద్ జిల్లాలోని కాలూరు కాలేపల్లి క్యాంపునకు వలస వచ్చారు. వారు ఓ డెయిరీ ఫామ్‌లో పని చేస్తూ, ఉపాధి పొందుతున్నారు. అయితే, పిల్లలు లేకపోవడంతో అనూషకుమారి తరచూ మానసిక క్షోభకు గురయ్యేది. ఈ క్రమంలోనే నిద్రమాత్రలు కూడా వేసుకునేది. సంతానం లేదనే బెంగతో ఉన్న ఆమె ఆర్నెల్ల క్రితం పుట్టింటికి వెళ్లి, రెండు నెలల క్రితం తిరిగి కాలేపల్లి క్యాంపునకు వచ్చింది. ఇక్కడ ఉండటం ఇష్టం లేదని, బీహార్‌కు వెళ్లిపోదామని తరచూ భర్తతో చెప్పేది. పిల్లలు లేరనే బెంగ మరీ ఎక్కువ కావడంతో ఆదివారం ఇంట్లోని దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారమందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

వివాహిత ఆత్మహత్య

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి):

నాగిరెడ్డిపేట మండలకేంద్రంలోని గోపాల్‌పేటకు చెందిన నాగంపల్లి సుమలత(28)అనే వివాహిత ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికుల కథనం ప్రకారం.. సుమలత ఆదివారం తన ఇంట్లో నిప్పంటించుకోవడంతో గమనించిన స్థానికులు 100 నంబర్‌కు ఫోన్ చేశారు. దీంతో స్థానిక పోలీసులు అక్కడికి చేరుకొని వివరాలు సేకరించారు. 80శాతం కాలిపోవడంతో సుమలతను చికిత్సనిమిత్తం మెదక్ ఆస్పత్రికి తరలించగా అక్కడికి చేరుకోగానే ఆమె మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సుమలతకు భర్త గోపాల్‌తోపాటు ఇద్దరు కొడుకులున్నారు.


కొడుకు అర్జున్‌తో సుమలత(ఫైల్)


కాగా సుమలత మృతికి సంబం ధించి తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని హెడ్‌కానిస్టేబుల్ నర్సయ్య తెలిపారు.

వివాదాస్పదంగా ప్రధానోపాధ్యాయుడి తీరు

డిప్యూటేషన్‌పై పంపినా మారని వైనం

కోటగిరి(బాన్సువాడ): మండలంలోని అడ్కాస్‌పల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న ధన్‌రాజ్ తీరు వివాదాస్పదంగా మారడంతో విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. గతంలో పలు ఆరోపణల రావడంతో ధన్‌రాజ్ సస్పెన్షన్‌కు గురయ్యారు. అనంతరం మళ్లీ అక్కడే పోస్టింగ్ పొందాడు. స్థానికంగా ఆయనపై వ్యతిరేకత రావడంతో విద్యాశాఖా అధికారులు అడ్కాస్‌పల్లి పాఠశాల నుంచి సులేమాన్‌నగర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపారు. అక్కడ విధుల్లో చేరిన నాటి నుంచి మొక్కుబడిగా విధులు నిర్వర్తించడంతో సర్పంచ్, విద్యాకమిటీ చైర్మన్ పలుమార్లు హెచ్చరించినా తీరు మారలేదు. కాగా ఈ ఏడాది మార్చి 18 నుంచి 24 వరకు ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడంతో స్థానిక సర్పంచ్, విద్యార్థుల తల్లిండ్రులు ఎంఈఓకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనను పోతంగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపారు.

కానీ నేటి వరకు ప్రధానోపాధ్యాయుడు ధన్‌రాజు పాఠశాలకు రాలేదని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ విషయమై ఎంఈఓ నరేశ్‌కుమార్‌ను 'సాక్షి' వివరణ కోరగా జులై 3న ధన్‌రాజ్‌ను డిప్యూటేషన్‌పై పోతంగల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లాలని ప్రొసీడింగ్ జారీచేయగా అతను జులై 4న ప్రొసీడింగ్ కాపీ తీసుకొని నేటి వరకు పాఠశాలకు వెళ్లలేదని వివరించారు. ఆర్డర్ కాపీ జారీచేసి సుమారు 45 రోజులకుపైగా కావస్తున్నా ఆయన విధులకు గైర్హాజరుకావడంపై ఉన్నత విద్యాశాఖ అధికారులకు నివేదిక అందజేయనున్నట్లు ఎంఈవో తెలిపారు.


PROCEEDINGS OF THE MANDAL EDUCATIONAL OFFICER, KOTAGIRI

Present: Sri. V.Naresh Kumar B.Sc. B.Ed.

Sub: School Education- Temporary adjustment of Surplus Teachers to Needy schools deputation of teachers relieving orders issued- Reg.

Ref: Oral instructions of DEO, Nizamabad.

ORDER

As per the needs of the schools in Kotagiri Mandal and in the interest of the students welfare the following teachers are deputed to the neighbour schools by the District Educational officer Nizamabad vide reference cited above.

The Head Masters Concerned are instructed to relieve the following teachers immediately. Implement the orders and any deviation of these orders will be viewed seriously.

ANNEXURE

S.No	Name of the Teacher with Designation	Name of the school in which the teacher is presently working	Needy school to which the teacher is deputed
01	D.Dhanraj (SA Phy Sci)	MPUPS Bacvapur, Kotgir Mdl	ZPHS Pothangal T/M, Kotgir Mdl (Subject Requirement)

The receipt of these Proceedings should be acknowledged.

Mandal Educational Officer
MP Kotgir

ప్రొసీడింగ్ కాపీ

ఒకరి అదృశ్యం



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన వన్నెపల్లి సుభాశ్(40) అదృశ్యమైనట్లు ఎస్సై సంపత్‌కుమార్ ఆదివారం తెలిపారు. సుభాశ్ శనివారం ఉదయం 6 గంటలకు ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదని కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు 90001 67567 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

మరో వ్యాపారి పరార్

సాక్షి, కామారెడ్డి: పట్టణంలో మరో వ్యాపారి పరారయ్యాడు. ఫైనాన్స్ దందాతోపాటు ఫౌల్ట్రీ ఫాం దందా నిర్వహించే ఒకరు ఇటీవల ఆర్థికంగా ఇబ్బందులు పాలై గడిచిన వారం రోజులుగా కనిపించడం లేదు. అయితే వ్యాపారంలో నష్టాలు రావడం, అప్పులు భారం పెరగడంతో చెప్పపెట్టకుండా పారిపోయినట్లు తెలుస్తోంది. దాదాపు రూ.4 కోట్ల వరకు అప్పులు బాకీ పడినట్లు ప్రచారం జరుగుతోంది. గడిచిన రెండు నెలల కాలంలో కామారెడ్డి పట్టణంలో ముగ్గురు వ్యాపారులు దివాలా తీసి పరారయ్యారు. దీంతో వ్యాపార వర్గాల్లో కలవరం మొదలైంది.

ఆవులను తరలిస్తున్న వాహనం పట్టివేత

మోపాల్(నిజామాబాద్ రూరల్): మండలంలోని మంచిప్ప గ్రామ శివారులో కోడె ఆవులను తరలిస్తున్న వాహనాన్ని ఆదివారం ఉదయం గ్రామస్తులు పట్టుకున్నారు. రెండు ట్రాలీ ఆటోల్లో నాలుగు కోడె ఆవులను తరలిస్తున్నారు. గ్రామస్తుల సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న ఎస్సై సతీశ్ వివరాలను తెలుసుకున్నారు. ఆవులు ఉన్న ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అమ్రాబాద్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నుంచి ఆవులను కొనుగోలు చేసి తీసుకెళ్తున్నట్లు యజమాని తెలిపారు. అందుకు సంబంధించిన రశీదులను సైతం చూయించారు. కానీ మూడేళ్లలోపు ఆవులను తరలించవద్దనే నిబంధనలు ఉండటంతో వాటి వయస్సు నిర్ధారణ కోసం గోశాలకు తరలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


ట్రాలీ ఆటోలో తరలిస్తున్న ఆవులు

నేడు 'డయల్ యువర్ సీపీ'

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): ప్రజల సమస్యలు పరిష్కరించే డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ కార్తికేయ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. సోమవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజలు 08462–228433 నంబరుకు ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలను తెలుపాలని కోరారు.

వైద్యం అందక గొర్రెలు మృతి

బీర్కూర్(బాన్సువాడ): గొల్ల కుర్మ, యాదవులకు జీవనోపాధికోసం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన సబ్సిడీ గొర్రెలు సకాలంలో మెరుగైన చికిత్స అందక మృత్యువాత పడ్తున్నాయి. బీర్కూర్ మండల కేంద్రంలో ఇప్పటి వరకు సరైన వైద్యం అందక నాలుగు జీవాలు మృతి చెందాయి. అదివారం బీర్కూర్‌కు చెందిన కుర్మ పెద్ద మష్ణగొండకు చెందిన ఒక పొట్టేలు, కుర్మ చిన్న మష్ణగొండకు చెందిన ఒక గొర్రె మృతి చెందాయి. గొర్లు పంపిణీ చేసి వారం గడువక ముందే చాలా గొర్లు గాలికుంటు, దగ్గుదమ్ము, చెవుల్లో పుండ్లు తదితర వ్యాధులతో మృతి చెందుతున్నాయి. పలు గొర్రెలకు గర్భస్రావాలు కూడా అయ్యాయని లబ్ధిదారులు పేర్కొన్నారు. వాటికి పశువైద్య సిబ్బంది, రైతులు నట్టల మందు, వ్యాక్సిన్, టానిక్‌లు ఇస్తూ వైద్యం అందిస్తున్నారు. మృతి చెందిన గొర్రెకు వర్తించే ఇన్సూరెన్సును క్లెయిమ్ చేయిద్దామంటే పశువైద్యులు పక్క రాష్ట్రాలకు వెళ్లారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోలీస్ కంట్రోల్ రూం ఏర్పాటు

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): గణేశ్ ఉత్సవాల సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ కార్తికేయ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. గణేశ్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో, సంతోషంగా జరుపుకునేందుకు, శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సలహాలు, సూచనలు, సమస్యలు కోసం ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, సంఘ విద్రోహశక్తుల సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూంకు తెలుపాలన్నారు. ఫోన్ చేసిన వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని సీపీ తెలిపారు. సమాచారం తెలుపవలసిన పోలీస్ కంట్రోల్ రూం నంబర్లు – డయల్ 100, 94906 18000.

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ చత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశాన్య భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

నిజామాబాద్ వాతావరణం

గరిష్ఠం	కనిష్ఠం
30.4°	25.0°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐపీ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసీయత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

డయాగ్నస్టిక్ సెంటర్స్

శైలజా డయాగ్నస్టిక్ సెంటర్	08462-229011
విజయ డయాగ్నస్టిక్ సెంటర్, సరస్వతినగర్	08462-222288
థైరోకేర్ డయాగ్నస్టిక్ సెంటర్, నిజామాబాద్	9014339146
విజయ డయాగ్నస్టిక్ సెంటర్	08462-222255
ఎస్ఎన్ డయాగ్నస్టిక్ సెంటర్	9951324841
రాజ్యలక్ష్మి డయాగ్నస్టిక్ సెంటర్	9494140990
శ్రీ సురక్ష డయాగ్నస్టిక్ సెంటర్	9949143278
శ్రీవెంకటేశ్వర డయాగ్నస్టిక్ సెంటర్	08462-221960,231908
విజయ డయాగ్నస్టిక్ సెంటర్	08462-222288
గంగా డయాగ్నస్టిక్ సెంటర్	08462-223666
శ్రీలేక డయాగ్నస్టిక్ సెంటర్	08462-229011

రైళ్ల రాకపోకల వివరాలు



ప్యాసింజర్ రైళ్లు

రైలు నెం	పేరు	నుంచి	వరకు	సమయం
57561	ప్యాసింజర్	కాచిగూడ	మన్మాడ్	09.40
57562	ప్యాసింజర్	నిజామాబాద్	కాచిగూడ	17.15
57563		హైదరాబాద్	పర్భనీ	03.35
57564		నాందేడ్	హైదరాబాద్	02.00
57593		మేడ్చల్	నాందేడ్	18.10
57594		నాందేడ్	మేడ్చల్	08.45
57473		కాచిగూడ	బోధన్	21.25
57574		బోధన్	మహబూబ్‌నగర్	05.45
57501		నిజామాబాద్	బోధన్	06.20
57502		బోధన్	మిర్జాపల్లి	09.05
57503		మిర్జాపల్లి	బోధన్	17.55
57504		బోధన్	నిజామాబాద్	20.40
57557		నిజామాబాద్	నాందేడ్	06.05
57558		నాందేడ్	నిజామాబాద్	21.00
51421		పుణె	నిజామాబాద్	10.30
51422		నిజామాబాద్	పూణె	23.40
51433		నిజామాబాద్	పండలీపూర్	13.25
51434		పండరిపూర్	నిజామాబాద్	23.00
57601		కాచిగూడ	నిజామాబాద్	10.30
57602		నిజామాబాద్	కాచిగూడ	18.40
57687		నిజామాబాద్	కాచిగూడ	14.15
57688		కాచిగూడ	నిజామాబాద్	23.00
57689	(ఆదివారం లేదు)	నిజామాబాద్	కాచిగూడ	05.00
57690		కాచిగూడ	నిజామాబాద్	13.30

రోజువారి ఎక్స్‌ప్రెస్ రైళ్లు

17405	కృష్ణ	తిరుపతి	ఆదిలాబాద్	00.05
17406	కృష్ణ	ఆదిలాబాద్	తిరుపతి	02.15
17063	అజంతా	మన్మాడ్	సికింద్రాబాద్	05.30
17064	అజంతా	సికింద్రాబాద్	మన్మాడ్	21.05
17057	దేవగిరి	ముంబై (సీఎస్‌టి)-	సికింద్రాబాద్	11.05
17058	దేవగిరి	సికింద్రాబాద్	ముంబై	15.05
17639	ఇంటర్‌సిటీ	కాచిగూడ	అకోలా	10.45
17640	ఇంటర్‌సిటీ	అకోలా	కాచిగూడ	16.45

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయింత్రం 7 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	03	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	15	750
నందీశ్వర సాధారణ	04	350
రాజేశ్వరపురం ఏసీ	02	750
రాజేశ్వరపురం సాధారాణ	08	350
లక్ష్మీగణపతి	29	250
పార్వతీపురం స్పెషల్	35	500
పార్వతీపురం సాధారణ	38	200
శివపురం	33	150
శంకరపురం	48	50

లడ్డూప్రసాదం, పులిహోర, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి. – వేములవాడ

ఆర్టీసీ విచారణ కేంద్రం

నిజామాబాద్ :	08462-220011
కామారెడ్డి :	08468-220281
ఆర్మూర్ :	7382843238

1800 4257 462

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయా? పరిష్కారం కావడం లేదా? టీచర్లు సరిగ్గా రావడం లేదా? మౌలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా? అయితే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యావంతులు ఎవరైనా ఫోన్ చేయవచ్చు. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖ టోల్ ఫ్రీ నంబర్‌ను కేటాయించింది..

నవజాత శిశువులను పెంచలేమని పెంటకుప్పలు, మురికి కాలువల్లో, ముళ్ల పొదల్లో పడేసే వారు.. అలాగే దత్తతతీసుకునే వారు..
ఈ కింది నంబర్లకు ఫోన్ చేయండి..

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు


సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....


గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522



భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు



పూజలు.. అన్నదానాలు



దేవునిపల్లి శివపార్వతియూత్ ఆధ్వర్యంలో అన్నదానం



దోమకొండలో అన్నదానం చేస్తున్న స్నేహయూత్ సభ్యులు

కామారెడ్డి రూరల్: మండలంలోని దేవునిపల్లిలో శివపార్వతియుత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వినాయక విగ్రహం వద్ద అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామానికి చెందిన సుమారు వెయ్యి మంది పాల్గొన్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు నాగల్ల ప్రభాకర్, ధర్ని భైరయ్య, నాగల్ల సతీష్, మర్కంటి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఖతర్‌లో వినాయకుడి పూజలు

కామారెడ్డి క్రైం: ఉపాధి కోసం దేశం కాని దేశం పోయినా కామారెడ్డి జిల్లా యువకులు తమ సంస్కృతి సంప్రదాయాలను మరవలేదు. ఖతార్ దేశ రాజధాని దోహాలో కామారెడ్డి జిల్లాకు చెందిన ఆయా గ్రామాల యువకులు 'నవ తెలంగాణ గల్ఫ్ సమితి' పేరుతో యూనియన్ ద్వారా వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా జరిపారు. ఇక్కడి ప్రభుత్వం అధికారుల ద్వారా అనుమతి తీసుకుని వినాయక నవరాత్రులు వైభవంగా జరుపుతున్నామని తెలిపారు.

స్నేహయూత్ ఆధ్వర్యంలో అన్నదానం

దోమకొండ: మండలంలోని చింతమాన్‌పల్లిలో ఆదివారం పట్టణానికి చెందిన స్నేహ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ప్రతి ఏడాది వినాయకచవితి సందర్భంగా కామారెడ్డిలో గణపతి ఏర్పాటు చేసి చింతమాన్‌పల్లిలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో స్నేహయూత్ సిండికేట్ ప్రతినిధులు గౌరిశెట్టి రాజేశ్వర్, కై లాస్ లక్ష్మణ్, పార్శి శ్రీనివాస్, మనోహర్ తదితరులున్నారు.

నేడు అన్నదానం

దోమకొండ: మండల కేంద్రంలోని మార్కండేయ మందిరం రోడ్డులో ఫ్రెండ్స్ ఫర్ ఎవర్ యూత్–09 ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రతినిధులు కుకుట్ల మహేశ్, సందీప్ తెలిపారు. సాయంత్రం గణేశ్ మండపం వద్ద అన్నదానం ఉంటుందని భక్తులు పాల్గొనాలని వారు కోరారు.



ఖతర్‌లో పూజలు చేస్తున్న యువకులు

గుంతలు పూడ్చండి..



కామారెడ్డి క్రైం: మాచారెడ్డి చౌరస్తాలో ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి ఇబ్బందికరంగా మారింది. వర్షం పడితే రోడ్డంతా బురదమయం, గుంతలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే బాగు చేయించాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 94942 60200

న్యూస్ బాక్స్

2019లో రాష్ట్రంలో బీజేపీదే అధికారం



కండువాలు వేసి స్వాగతం పలుకుతున్న ఇట్టం సిద్ధిరాములు

భిక్కనూరు: సీఎం కేసీఆర్‌పై ప్రజలు పెట్టుకున్న ఆశలు, భ్రమలు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఇట్టం సిద్ధిరాములు అన్నారు. ఆదివారం రాజంపేట మండలం ఎల్లారెడ్డిపల్లిలో 108 మంది యువకులు బీజేపీలో చేరారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు నల్ల పోచయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు అనిల్‌గౌడ్, బీజేపీ ఐటీ జిల్లా కో కన్వీనర్ సతీష్‌కుమార్, బీజేపీ నాయకులు సల్ల సురేశ్, మధుసూదన్, ప్రవీణ్, శివరాజ్‌గౌడ్, అనిల్, రాజు, రవి, బాల్‌రాజ్, జీవ్లానాయక్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

నీలకంఠ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా విజయ్‌కుమార్



భిక్కనూరు: మండల నీలకంఠ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని నీలకంఠ సంఘంలో నీలకంఠ కులానికి చెందిన మండలానికి చెందిన యువకులు హాజరై మండల అధ్యక్షునిగా మర్గల విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా కేష్‌కారి రవి, ప్రధాన కార్యదర్శి చింత ప్రవీణ్, కోశాధికారిగా క్యాదరి శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సీపీఎస్ రద్దయ్యేవరకు పోరాటం చేస్తాం



మాట్లాడుతున్న నాయకులు

కామారెడ్డి అర్బన్: సీపీఎస్ రద్దు కోసం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్‌కుమార్, ఎంఏ బషీర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న ఖిలాఫత్ దినానికి మద్దతు తెలపాలన్నారు. పండి త పరిషత్ ప్రతినిధులు కరుణాకర్‌రావు, గ పూర్‌శిక్షక్, చంద్రశేఖర్, షకీల్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

సీపీఎస్ ఉద్యమానికి మద్దతుగా ఈనెల 28 న నల్లబ్యాడ్జీలు ధరిం చి ఉద్యోగులందరు నిరసన ప్రదర్శించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు జాక్టో స్టీరింగ్ కమిటీ కా మారెడ్డి జిల్లా నాయకులు ఎంఏ హాది, అంజయ్య, ఎ.మనోహర్‌రావు తెలిపారు.

టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో..

సెప్టెంబర్1న ఖిలాఫత్ దినాన్ని విజయవం తం చేయడానికి పెన్షన్ లేని ఉద్యోగులం దరూ సామూహిక సెలవు పెట్టి ధర్నాలో పాల్గొనాలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ విజ్ఞప్తి చేసింది. సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేశ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, సాయిరెడ్డి, అనిల్‌పటేల్, విజయవర్ధన్, కృష్ణాకర్, చారి, గిరి, శ్రీనుయాదవ్, ప్రవీణ్‌కుమార్, కమలాకర్, శ్రీను, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పోరాట సమితి ఆధ్వర్యంలో..

కామారెడ్డి అర్బన్: సెప్టెంబర్ 1న సీపీఎస్ రద్దు కోసం నిర్వహించే ఖిలాఫత్ దినం పెన్షన్ విద్రోహ దినంగా పాటించి ఉపాధ్యాయులందరు కామారెడ్డిలో జరిగే ధర్నాలో పాల్గొనాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి పిలుపునిచ్చింది. కమిటీ ప్రతినిధులు దేవుల, విజయరామ రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీలో టీఎస్‌యూటీఎఫ్, ఈపీటీఎఫ్, డీటీఎఫ్, ఎస్‌టీఎఫ్, టీఎస్‌పీటీఏ, బీటీఎఫ్, టీయూటీఏ, ఎస్‌సీఎస్‌టీటీయూ, టీజీపీఈటీఏ భాగస్వామ్యంగా ఉన్నాయన్నారు. సెప్టెంబర్ 1న జరిగే ఖిలాఫత్ విద్రోహ దినాన్ని విజయవంతం చేడానికి కామారెడ్డి కలెక్టర్ ఎదుట నిర్వహించే ధర్నాకు తరలిరావాలన్నారు.

29న అథ్లెటిక్ క్రీడలు

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి): హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఈనెల 29న కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియంలో ఉదయం 9 గంటలకు అథ్లెటిక్ పోటీలు నిర్వహించనున్నట్లు కామారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి జైపాల్‌రెడ్డి, కేపీ అనిల్‌కుమార్, శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 100, 200 మీటర్ల పరుగు పందెం, షార్ట్‌పుట్, డిస్కస్, లాంగ్‌జంప్ నిర్వహించనున్నట్లు అండర్ –17, అండర్ –14 బాల బాలికలు పాల్గొనాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రంతో క్రీడలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

ఏషియన్ త్రోబాల్ క్లబ్ చాంపియన్ షిప్ పోటీలకు మల్లికార్జున్

ఖేల్


మల్లికార్జున్

పెర్కిట్(ఆర్మూర్): ఏషియన్ త్రోబాల్ క్లబ్ చాంపియన్‌షిప్ పోటీలకు మండలంలోని సుర్బిర్యాల్ గ్రామానికి చెందిన పల్లికొండ మల్లికార్జున్ ఎంపికయ్యాడు. తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగన్‌మోహన్ గౌడ్ ఆదివారం మల్లికార్జున్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మల్లికార్జున్ ఆరు నెలలుగా హైదరాబాద్‌లో త్రోబాల్ క్రీడలో శిక్షణ పొందాడు. గత నెలలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెలక్షన్స్‌లో మల్లికార్జున్ పోటీలకు ఎంపికయ్యాడు. మలేషియాలో 28వ తేదీ నుంచి నిర్వహించే పోటీల్లో హైదరబాద్ త్రోబాల్ క్లబ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తాడు.

గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పలు సబ్జెక్టుల్లో బోధించే వారి నుంచి గెస్ట్ ఫ్యాకల్టీగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సఫ్దర్ అస్కరి ఆదివారం తెలిపారు. పీజీలో ఎంకాం గ్రూప్‌లో సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ కోర్సు బోధించడానికి, డిగ్రీలో హిందీ సబ్జెక్టు బోధించడానికి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. పీజీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి నెట్, సెట్ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యతనిస్తామన్నారు. అర్హత కలిగిన వారు తమ సర్టిఫికెట్‌ల జిరాక్స్ కాపీలతో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటర్వ్యూ తేదీని ప్రకటిస్తామని ప్రిన్సిపల్ వివరించారు.

భారీ వర్షానికి కూలిన ఇల్లు

మరో చోట చావిడి


కూలిపోయిన ఇల్లు

రెంజల్(బోధన్): రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు చోట్ల ఇళ్లు కూలిపోయాయి. రెంజల్ మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో చాకలి సాయవ్వకు చెందిన పాత ఇల్లు ఆదివారం ఉదయం కూలిపోయింది. రెండు రోజులుగా వర్షాలు పడటంతో పాత ఇళ్లు తడిసిపోయి గోడలు మెత్తబడ్డట్లు స్థానికులు తెలిపారు.

సాయవ్వ ఇంటి నుంచి బయటకు వచ్చి పళ్లు తోముకుంటున్న సమయంలో ఒక్కసారిగి ఇల్లు కూలినట్లు పేర్కొన్నారు. లేదంటే ప్రమాదం జరిగేదని వివరించారు. సాయవ్వ ఇద్దరు కుమారులు పాలేర్లుగా పనిచేస్తూ వేరే ఇంట్లో ఉండగా సాయవ్వ ఒక్కతే పాత ఇంట్లో ఉంటున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ శంకర్ అక్కడికి చేరుకుని రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు.

కూలిన సిర్నాపల్లి చావిడి..

ఇందల్‌వాయి(నిజామాబాద్ రూరల్): మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రాణి చీలం జానకీబాయి కాలంలో నిర్మించిన పురాతన చావిడి వెనక పక్క ఆదివారం కూలిపోయిందని గ్రామస్తులు తెలిపారు. అప్పట్లో రాణిగారు చావిడి వద్ద ప్రజలతో సమావేశమయ్యేవారని, గ్రామానికి ఒక చిహ్నంలా ఉన్న చావిడి కూలిపోవడం బాదగా ఉందని వారు అన్నారు.

మాదిగలను మోసం చేస్తే తిరగబడతాం

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్


సమావేశంలో మాట్లాడతున్న భాస్కర్

నిజామాబాద్ నాగారం(నిజామాబాద్ అర్బన్): మాదిగ, మాదిగ ఉపకులస్తులను మోసం చేస్తే ఆందోళన కార్యక్రమాలు చేస్తూ తిరగబడతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాతకుల భాస్కర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దళితులకు 3ఎకరాల భూమి ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను రూ.30వేల కోట్లు దళితులకు ఖర్చు పెట్టకుండా ఇతర కార్యక్రమాలకు దారి మళ్లించారన్నారు. టీఆర్ఎస్‌ప్రభత్వం వచ్చిన తర్వాతా దళితులపై దాడులు పెరిగాయన్నారు. ఎస్సీ, ఎస్టీ కమీషన్ నియమిస్తామని ఇంకా నియమించలేదన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్‌రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నాంపల్లి, ఉపాధ్యక్షులు భూమన్న, జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు తుకారం పాల్గొన్నారు.

నేడు మందకృష్ణ మాదిగ రాక

ఆర్మూర్: దళితులపై సాంఘిక బహిష్కరణ విధించిన ఘటనలో బాధితులను పరామర్శించడానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆర్మూర్ మండలం మంథనికి సోమవారం రానున్నట్లు మాదిగ యువసేన జిల్లా ఇన్‌చార్జి మైలారం బాలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం నందిపేట మండలం వెల్మల్‌లో బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు.

రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు

బీజేపీ నాయకుడు ఆనంద్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్‌రెడ్డి

రెంజల్(బోధన్): ఉమ్మడి జిల్లాకు సొంతమైన సింగూరు జలాలను సీఎం తన సొంత జిల్లాకు తరలించి ఇక్కడి రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు గడ్డం ఆనంద్ రెడ్డి విమర్శించారు. మండలంలోని సాటాపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగూరు ప్రాజెక్టులోని 9 టీఎంసీల నీటిని సాగర్‌కు విడుదల చేస్తే జిల్లా రైతులు వేసిన పంటలు దక్కుతాయన్నారు. 2019లో అధికారమే లక్ష్యంగా రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలన సాగిస్తుందని ఆరోపించారు.

17న కేంద్ర మంత్రి రాక:

సెప్టెంబర్ 17వ తేదీన కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జిల్లాకు వస్తున్నారని ఆనంద్‌రెడ్డి తెలిపారు. సుమారు 2 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినంగా ప్రభుత్వం ప్రకటించి అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బోధన్ ఇన్‌చార్జి గోపాల్, నాయకులు శ్రీనివాస్, సంతోష్, నితన్, శ్రీనివాస్, పోచయ్య పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటపై అడవి పందుల దాడి


దేవాయిపల్లి శివారులో ధ్వంసమైన పంట

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతోపాటు దేవాయిపల్లి, ఎర్రపహాడ్, నందివాడ, దేమికలాన్, బ్రాహ్మణపల్లి, శివారులోని మొక్కజొన్న పంటలో శుక్ర, శనివారాల్లో అడవి పందులు దాడి చేసి ధ్వంసం చేశాయి. దీంతో రైతులు తీవ్ర నష్ట పోయారు. దేవాయిపల్లి గ్రామానికి చెందిన శెట్కూరి గంగారాం, జూకంటి స్వామిరెడ్డి, పైడిరాంరెడ్డి, పైడి రమేష్, 10ఎకరాలు, తాడ్వాయికి చెందిన మోహన్‌రెడ్డి, లింగారెడ్డి, రాజిరెడ్డి, లింగం, సంజీవరెడ్డి, రాములు, గద్దె రాజులకు సంబంధించిన 12ఎకరాల మొక్క జొన్న పంటలపై దాడి చేసి ధ్వంసం చేశాయని బాధితులు తెలిపారు. ధ్వంసం అయిన పంటలను సర్వే చేయించి నష్ట పరిహారం ఇప్పించాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

ధర్పల్లి(నిజామాబాద్ రూరల్): మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ పొందేందుకు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చని ఎంఈవో అబ్బస్వామి ఆదివారం తెలిపారు. 5 నుంచి 10వ తరగతి చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, తొమ్మిదో తరగతి చదివే బీసీ విద్యార్థులు దరఖాస్తులకు అర్హులన్నారు. వచ్చేనెల 15 వరకు దరఖాస్తులు చేసుకునేందుకు గడువు ఉందన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్‌రావు

నిజామాబాద్ అర్బన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని తపస్ జాతీయ సంయుక్త కార్యదర్శి పి.వెంకట్‌రావు పేర్కొన్నారు. నగరంలో ఆదివారం నిర్వహించిన తపస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 1న నిరసన కార్యక్రమంలో తపస్ కార్యకర్తలు, సభ్యులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కీర్తి సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాఘవేందర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదర్శన్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పింఛన్ భిక్ష కాదు..

మోర్తాడ్ : పింఛన్ భిక్ష కాదని, అది ఉద్యోగుల హక్కు అని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఓ రమేశ్ అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీని పింఛన్ విద్రోహ దినంగా పాటిస్తూ ప్రభుత్వానికి నిరసన తెలుపడంలో భాగంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు సామూహిక సెలవులు పెట్టాలని ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం మోర్తాడ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి మల్లేశ్, మండలాధ్యక్షుడు గంగాధర్, కమ్మర్‌పల్లి మండల బాధ్యులు రాజేశ్వర్, రమణ, సరోజదేవి పాల్గొన్నారు.

వాడిపోతున్న విద్యా కుసుమం

బోధన్: ఎందరో బంగారు భవిష్యత్తుకు పునాది వేసిన బోధన్‌లోని ప్రభుత్వ మధుమలాంఛ జూనియర్ కళాశాల నాటి వైభవం కోల్పోయి దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. 50 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ కళాశాలలో చదువుకున్న ఎంతో మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి వరకు పాలకుల నిర్లక్ష్యానికి గురైంది. సోమవారం ఇంటర్మీడియెట్ స్టేట్ రీజినల్ డైరెక్టర్ సుహాసినీ ఈ కళాశాల స్థితిగతులను పరిశీలించేందుకు బోధన్ రానున్నారు. అయితే ఆర్‌జేడీ కూడా ఈ కళాశాల పూర్వ విద్యార్థే అని సమాచారం. ఆమె రాకతోనైనా కళాశాలకు పూర్వవైభవం దిశలో అడుగులు పడతాయని విద్యార్థులు ఆశిస్తున్నారు.



శిథిలావస్థలో ఉన్న తరగతి గదిలో చదువుకుంటున్న విద్యార్థులు

- వైభవం కోల్పోయిన మధుమలాంచ కళాశాల
- అధ్వానంగా మారిన కాలేజీ పరిస్థితి
- నేడు కళాశాలకు రానున్న ఇంటర్మీడియెట్ స్టేట్ ఆర్జేడీ సుహాసిని

కళాశాల చారిత్రక ప్రస్థానం

నిజాంషుగర్ ఫ్యాక్టరీని 1938లో బోధన్‌లోని శక్కర్‌నగర్ ప్రాంతంలో నెలకొల్పారు. ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుల పిల్లల చదువుల కోసం 1958లో 16 మంది పిల్లలతో మధుమలాంఛ హైస్కూల్‌ను స్థాపించారు. అనంతరం జూనియర్ కళాశాల ఏర్పాటైంది. కళాశాలలో అడ్మిషన్ల కోసం జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు పోటీ పడేవారు. కొన్ని దశాబ్దాల పాటు నాణ్యత ప్రమాణాలతో విద్యను అందించి జిల్లాలోనే ఒక వెలుగు వెలిగింది. ఈ కళాశాలల్లో చదువుకున్న ఎంతో మంది పూర్వ విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉన్నతస్థాయి అధికారులుగా, వివిధ రంగాల్లో దేశ, విదేశాల్లో స్థిరపడ్డారు. ఎంతో మంది ఉజ్వల భవిష్యత్తు పునాది వేసిన ఘన కీర్తి ఈ కళాశాలకు ఉంది. 2002లో నిజాంషుగర్స్ ప్రైవేటీకరణతో కళాశాల సమస్యల సుడిగుండంలోకి నెట్టబడింది. అనతి కాలంలోనే కళాశాల పరిస్థితి అధ్వానంగా మారింది.

దివంగత సీఎం వైఎస్సార్ చొరవతో జీవం

2005–2006 విద్యా సంవత్సరంలో మధుమలాంఛ కళాశాలను బెల్లాల్ శివారులో గల మధుమలాంఛ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోకి మార్చారు. పట్టణానికి మూడు కిలో మీటర్ల దూరంలో ఉంది. డివిజన్ పరిధిలోని వివిధ మండలాల నుంచి విద్యార్థులు అక్కడికి వెళ్లేందుకు రవాణా, ఇతర అసౌకర్యాల వల్ల కళాశాలలో అడ్మిషన్లు తీసుకునేందుకు విముఖత చూపారు. ఈ పరిస్థితిలో కళాశాలను మూసివేసేందుకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఈ విషయాన్ని అప్పుడు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి పి.సుదర్శన్ రెడ్డి దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వైఎస్సార్ చొరవతో కళాశాలను మూసివేయలేదు. బెల్లాల్ నుంచి పట్టణ నడిబొడ్డున ఉన్న మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్ మొదటి అంతస్తులో ఐదు గదులు కేటాయించి కళాశాలను కొనసాగించారు. ఇక్కడికి వచ్చినంతరం కేవలం ఆర్ట్స్ గ్రూప్‌లో మాత్రమే అడ్మిషన్స్ తీసుకుంటున్నారు.

శిథిల గదుల్లో విద్యాబోధన

కళాశాలకు కేటాయించిన మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్ గదులు శిథిలావస్థలో ఉన్నాయి. ఐదు గదుల్లో ఒక గది కళాశాల ఆఫీసుకు కేటాయించగా, మరో నాలుగు గదుల్లో ఇంటర్మీడియెట్ తెలుగు మీడియం హెచ్‌ఈసీ, సీఈసీ ఫస్టియర్, సెకండ్ ఇయర్ తరగతులను నిర్వహిస్తున్నారు. రెండు గదులు పూర్తిగా దెబ్బతిని వర్షం కురిస్తే తరగతిల్లో నీరు చేరుతోంది. తరగతి గదుల పైకప్పు పెచ్చులూడిపడుతున్నాయి. విద్యార్థులు భయాందోళన మధ్య చదువులను కొనసాగిస్తున్నారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి గాను హెచ్‌ఈసీ, సీఈసీ విద్యార్థులు 80 వరకు ఉంటారు. ఇప్పటికీ సైన్స్‌గ్రూప్స్ కు సంబంధించిన అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉ న్నాయి. ఉన్నతాధికారులు స్పందించి కళాశాలకు నూత న భవనం నిర్మించాలని, అధ్యాపకుల పోస్టులను భర్తీ చేసి విద్యాబోధన చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

తరగతి గదిలో వర్షం నీరు చేరుతోంది



వర్షం కురుస్తే తరగతి గదిలో నీరు చేరుతోంది. గది పైకప్పు శిథిలావస్థలో ఉంది. వర్షం కురిసిన రోజు ఫస్టియర్, సెకండియర్ తరగతులను ఒకే తరగతి గదిలో కొనసాగుతున్నాయి. చదువుకునేందుకు అసౌకర్యంగా ఉంది. అధికారులు కళాశాలకు నూతనం భవనం నిర్మించాలి.

– శ్రావణి, సీఈసీ, సెకండియర్

కొత్త భవనం నిర్మించాలి



ప్రస్తుతం కళాశాల భవనం తరగతి గదులు కూలిపోయే దశలో ఉన్నాయి. ఈ గదుల్లో చదువుకునేందుకు భయంగా ఉంది. పట్టణంలోనే కొత్త భవనం నిర్మించాలి. అన్ని సౌకర్యాలు కల్పిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి చాలామంది విద్యార్థులు కళాశాలల్లో అడ్మిషన్లు తీసుకుంటారు.

– మహేందర్, విద్యార్థి

150 మంది యువకుల రక్తదానం



రెడ్‌క్రాస్‌లో రక్తదానం చేస్తున్న యువకులు

నిజామాబాద్‌అర్బన్: తెలంగాణ సామాజిక పోరాట సమితి రాష్ట్ర నాయకుడు ఉప్పు సంతోష్ జన్మదినం సందర్భంగా ఆదివారం రెడ్‌క్రాస్‌లో 150 మంది యువకులు రక్తదానం చేశారు. ఉప్పు సంతోష్ తన కుటుంబ సభ్యులతో కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నిజామాబాద్‌తో పాటు ఎడపల్లి, నవీపేట, బోధన్ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి కరిపె రవీందర్, ఉప్పు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

దేవునిపల్లిలో 'వెన్నెల్లో ఆడపిల్ల' చిత్రం షూటింగ్



షూటింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

కామారెడ్డి రూరల్: వెన్నెల్లో ఆడపిల్ల చిత్రం నాల్గో షెడ్యూల్ ఆదివారం కామారెడ్డి మండలం దేవునిపల్లిలో జరిగింది. సుచన్ ఫీలిమ్స్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ ఆదివారం ముగిసినట్లు డైరెక్టర్ చంద్రశేఖర్ పుట్ట తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ చిత్రంలో చాలామంది కొత్తవారికి అవకాశాలు ఇచ్చామని, ఇకపై ఆసక్తి ఉన్న వారు తనను సంప్రదించాలని ఆయన కోరారు. వచ్చే నెల 17న ఆడిషన్స్ నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగలవారు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో కామారెడ్డిలోని మంజీరా డిగ్రీ కాలేజ్ ఎదురుగా క్లిక్ కంప్యూటర్స్‌లో సంప్రదించాలన్నారు. ఆడిషన్ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తిగల వారికి కచ్చితంగా అవకాశం కల్పిస్తానన్నారు. మరిన్ని వివరాలకు 9440014880ను సంప్రదించాలన్నారు.

ఓబీసీల వర్గీకరణ నిర్ణయం హర్షణీయం

నిజామాబాద్‌నాగారం(నిజామాబాద్ అర్బన్): కేంద్ర ప్రభుత్వ ఓబీసీలను వర్గీకరించాలని తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం స్వాగతిస్తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓబీసీలను వర్గీకరించడానికి ఇచ్చిన సమయం కేవలం 12 వారాలు అన్నారు. 63 కోట్లకు పైన ఉన్న బతుకులను కులంకుశంగా పరిశీలించడానికి 12 వారాల సమయం సరిపోదన్నారు. ఓబీసీ వర్గీకరణకు కనీసం 12 నెలల సమయం ఇవ్వాలని కోరారు. అలాగే క్రిమిలేయర్‌ను క్రిమిలేయర్ ను రూ. 6 లక్షల నుంచి రూ. 8 లక్షల పెంచడం కాదని, పూర్తిగా ఎత్తివేయాలన్నారు. ఈ దేశంలో 16 రకాల రిజర్వేషన్లు ఉంటే కేవలం ఓబీసీలను క్రిమిలేయర్‌కు వర్తింపజేయడాన్ని బీసీ సంఘం ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, మాడవేడి వినోద్‌కుమార్, శంకర్, దేవేందర్, నారాయణరెడ్డి, గంగాకిషన్, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, బాలన్న, గోపాలకృష్ణ, గుత్ప ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నరాల సుధాకర్

108 అంబులెన్స్‌లో ప్రసవం

మగబిడ్డకు జన్మనిచ్చిన లావణ్య



డిచ్‌పల్లి(నిజామాబాద్ రూరల్): ఇందల్వాయి మండలంలోని గన్నారం పంచాయతీ పరిధిలోని రూప్‌లా తండాకు చెందిన గర్భిణి మూడ్ లావణ్య 108 అంబులెన్స్‌లో ప్రసవించి మగ బిడ్డకు జన్మనిచ్చింది. రూప్‌లా తండా నుంచి లావణ్యను 108 అంబులెన్స్‌లో డిచ్‌పల్లిలోని 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకు వస్తుండగా మార్గ మధ్యలో బీబీపూర్ తండా వద్ద పురిటి నొప్పులు ఎక్కువై అంబులెన్స్‌లోనే మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఈఎంటీ మహేందర్, పైలెట్ కిషన్‌లు తెలిపారు.

ఏడో బెటాలియన్‌లో వాలీబాల్, ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న కమాండెంట్ సాంబయ్య

డిచ్‌పల్లి(నిజామాబాద్ రూరల్): డిచ్‌పల్లిలో గల తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ ఏడో బెటాలియన్‌లో కమాండెంట్ దంపతులు యన్‌వీ సాంబయ్య, లక్ష్మి, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్‌ల ఆధ్వర్యంలో ఆదివారం వాలీబాల్ ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ సాంబయ్య మాట్లాడుతూ నవభారత్ నిర్వహించడానికి ప్రధాని నరేంద్రమోడీ కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంచే దిశగా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ప్రసన్నకుమార్, దేవిదాస్ రాథోడ్ ఇందూర్ యువత అసోసియేషన్ అధ్యక్షుడు సాయిబాబా, ఆర్‌ఐ సంజీవరెడ్డి, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

బస్ డిపో ఎదుట కార్మికుల దీక్ష



బస్‌డిపో ఎదుట దీక్ష చేస్తున్న మహిళా కండక్టర్లు

బాన్సువాడ టౌన్(బాన్సువాడ): బాన్సువాడ డిపో కండక్టర్లకు, డ్రైవర్లకు పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష ఆదివారం మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా టీఎంయూ డిపో కార్యదర్శి గిరిధర్ మాట్లాడుతూ బాన్సువాడ–నిజామాబాద్ రూట్‌లో ప్రతి రోజు 4 ట్రిప్పుల డ్యూటీ చేసే కార్మికులకు గతంలో స్పెషల్ లీవ్ ఇచ్చేవారని, ప్రస్తుతం 8 గంటల పని చేస్తున్నప్పటికీ ఓటీగా మారుస్తున్నారని ఆయన అన్నారు. గతంలో ఉండే మాదిరిగానే స్పెషల్ లీవ్‌లు ఇవ్వాలని ఆయన కోరారు. దీక్షలో మహిళ కండక్టర్లు శ్రీలత, రాధ, రమాదేవి, సంధ్యారాణి, గంగామణి, విజయ, స్వరూబాయి, సవితి తదితరులు పాల్గొన్నారు.

స్పృహ తప్పి పడిపోయిన మహిళా కండక్టర్

కార్మికులు చేపట్టిన నిరాహార దీక్షలో కూర్చున్న మహిళ కండక్టర్ శ్రీలత స్పృహ తప్పి పడిపోయింది. శనివారం బాన్సువాడ–బాన్సువాడ రూట్ ఆర్డినరీ బస్సు విధులు నిర్వహించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు విధులు నిర్వహించిన శ్రీలత దీక్షలో కూర్చోగా ఒక్కసారిగా కళ్లు తిరిగి పడిపోయింది. గమనించిన సిబ్బంది వెంటనే బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కడుపులో నొప్పి ఉండడంతో శ్రీలత స్పృహ తప్పి పడిందని వైద్యులు పేర్కొన్నారు. పనిభారం పెరగడంతోనే శ్రీలత ఆస్పత్రి పాలైందని టీఎంయూ డిపో కార్యదర్శి గిరిధర్ అన్నారు.

సోమవారం | ఆగస్టు | 28 | 2017 సాక్షి



"చాయ్ అమ్ముతున్నవని చాలా మంది ఎక్కిరిచ్చింండ్రు. మొదట్ల మస్తు బాధపడ్డ. తరువాత వాళ్లే నన్ను జూసి మస్తు కష్టపడుతున్నవని మెచ్చుకుంటున్నరు. నాకు ముగ్గురు ఆడపిల్లలైనా ధైర్యంతో ముందుకు నడుస్తున్నా. ఆడపిల్లలే మంచిగ చదువుతరు. బాధ్యతగా ఉంటరు. అందుకే పిల్లల్ని మంచిగ చదివించడానికి కష్టపడుతున్న. ఏ పని అయినా కష్టపడి చేసుకుంటే ఏ ఇబ్బంది ఉండది."

–వీణాబాయి, కామారెడ్డి

జీవితాలు నిలిచాయ్!

- బతుకుబాటలో టీ విక్రయం
- రెండు చేతుల్లో రెండు ఫ్లాస్కులు
- దుకాణాల వెంట తిరుగుతూ అమ్మకం
- కుటుంబ భారాన్ని మోస్తున్న వీణాబాయి

సాక్షి, కామారెడ్డి: 'సార్ మొదట్ల అందరూ నన్ను చూసి నవ్విండ్రు. వాళ్లు నవ్వుతుంటే ఏడుపొస్తుండే. ఒక్కోసారి ఏడ్సినా. తప్పు పని చేస్తలేను కద అని బాధను దిగమింగుకుని పని బందుజెయ్యలే. ఇంటిని నడపడానికి చాయ్ అమ్ముకుంటే తప్పేందని నా మనసును గట్టిగ జేస్కున్న. వెక్కిరిచ్చెటోళ్లను ఏమనలేదు. నా పని నేను జేస్కుంట పోతున్న. ఇప్పుడు అందరూ నన్ను మెచ్చుకుంటుండ్రు' అని వీణాబాయి విజయ గర్వంతో చెబుతుంది. వ్యాపార, వాణిజ్య కేంద్రమైన కామారెడ్డి పట్టణంలోని సుభాష్‌రోడ్డు, రాంమందిర్ రోడ్డు, మాయాబజార్, తిలక్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో చేతిలో రెండు ఫ్లాస్కులు పట్టుకుని 'చాయ్, కాఫీ' అంటూ దుకాణాల వెంట తిరుగుతూ చాయ్ అమ్ముతూ కుటుంబాన్ని పోషిస్తోంది. హైదరాబాద్‌లో పుట్టిపెరిగిన వీణాబాయికి రామారెడ్డికి చెందిన సురేశ్‌తో వివాహమైంది. అయితే వీరి కుటుంబం బతుకుదెరువు కోసం కామారెడ్డికి వలస వచ్చింది. అద్దె ఇంట్లో ఉంటున్నారు. వీణాబాయి భర్త సురేశ్ చిన్నచిన్న పనులు చేస్తుంటాడు. ఆయన సంపాదన కుటుంబ అవసరాలకు ఏమాత్రం సరిపోదు. పైగా సురేశ్ సంపాదన ఆయన ఖర్చులకే సరిపోతుంది. ఈ పరిస్థితుల్లో కుటుంబం నడవడం ఇబ్బందిగా మారింది. దీంతో వీణాబాయి ఇంట్లో చాయ్ తయారు చేసుకుని ఫ్లాస్కుల్లో పోసుకుని దుకాణాల వెంట తిరుగుతుంది. చాయ్‌వాలాల సంఖ్య ఎక్కువగానే ఉన్నప్పటికీ వీణాబాయి తయారు చేసే చాయ్ టేస్టుగా ఉండడంతో పాటు ఆమె అందరితో గౌరవంగా మాట్లాడుతుంది. దీంతో వీణాబాయి తీసుకువచ్చే చాయ్ కోసం చాలా దుకాణాల్లో ఎదురుచూస్తుంటారు. రోజుకు దాదాపు మూడు వందల పైచిలుకు చాయ్, కాఫీ అమ్ముతుంది. ఫ్లాస్కులు ఖాళీ కాగానే ఇంటికి వెళ్లడం, చాయ్ తయారు చేసుకుని ఫ్లాస్కులు నింపి తిరిగి దుకాణాల వెంట తిరగడం ద్వారా తన చాయ్‌దందాను నిరాటంకంగా సాగిస్తోంది. ప్రతి రోజూ ఉదయం 8 గంటలకే మొదలయ్యే చాయ్ దందా సాయంత్రం 7 గంటల దాకా కొనసాగిస్తోంది. అన్నీ ఖర్చులు పోనూ వీణాబాయి రోజుకు రూ. 350 నుంచి రూ. 5 వందల దాకా సంపాదిస్తోంది.

ఓ కూతురి పెళ్లి చేసింది..

వీణాబాయికి ముగ్గురు కూతుళ్లు. పెద్ద కూతురు సాహితీబాయికి 18 ఏళ్లు నిండగానే పెళ్లి చేసింది. తన సోదరులు అందించిన సహాయంతో పెళ్లి జరిపించానని వీణాబాయి చెబుతుంది. పెళ్లయిన కూతురు సాహితీబాయిని పదో తరగతి వరకు చదివించింది. మిగతా ఇద్దరు కూతుళ్లు స్నేహ, నేహాలను స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇంగ్లిషు మీడియంలో చదివిస్తోంది. పిల్లల్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో వీణాబాయి పిల్లలను బాగా చదువుకోమంటూ ప్రోత్సహిస్తోంది. తల్లి కష్టాన్ని చూసిన పిల్లలు చదువులో ముందుంటున్నారు.



స్వీట్ కార్న్

చిటపట చినుకులు పడుతూ ఉంటే.. నిప్పులపై కాల్చిన వేడి వేడి మక్క కంకులకు కాస్త నిమ్మకాయ, ఉప్పు అటించుకుని తింటే ఆహా.. ఆ రుచే వేరు.. మొక్కజొన్నలను తినడం వల్ల రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం అంటున్నారు పోషకాహార నిపుణులు. కాల్చిన మక్క కంకులు తిన్నా.. ఒలిచిన గింజలు వేయించుకొని తిన్నా.. మొక్కజొన్న పొత్తులను ఉడికించి తిన్నా దాని టేస్టే అద్భుతం. పచ్చి మక్కలతో చేసే గారెల ముందు ఫైవ్‌స్టార్ హోటల్ పుడ్డూ దిగదుడుపేనంటే అతిశయోక్తి కాదు.

-రామారెడ్డి(ఎల్లారెడ్డి)

- రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం
- జోరుగా మక్క కంకుల విక్రయాలు

ఇది మక్క కంకులకు సీజన్. జూలై చివరి వారం నుంచి సెప్టెంబర్ చివరి వరకు కొనసాగుతుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ పచ్చి మక్క కంకులకు పేట్టింది పేరు ఇక్కడి నుంచే చిన్న చిన్న వ్యాపారులు టోకుగా దిగుమతి చేసుకుంటున్నారు. చిల్లరగా అమ్ముకునే వ్యాపారులు వంద కంకులకు ఆరు వందల నుంచి ఎనిమిది వందల వరకు విక్రయిస్తున్నారు. స్వీట్ కార్న్ కంకుల ధర వందకు రూ. ఆరువందల నుంచి వెయ్యి వరకు పలుకుతుంది. కామారెడ్డి జిల్లాకు సైతం అంకాపూర్ మక్క కంకులతో పాటుగా జిల్లాలోని గ్రామాల రైతులు చిన్న చిన్న వ్యాపారులకు టోకుగా అమ్ముతున్నారు. మొత్తం మీద జిల్లాలో మూడు వందలకు పైగా మక్క కంకులు కాల్చి ఉపాధి పొందుతున్నారు. ఆగస్టు నెలలో జిల్లా కేంద్రంలో 50 వేల వరకు కంకులు అమ్ముడుపోతున్నాయి.

స్వల్పంగా పెరిగిన ధరలు

గతేడాదితో పోలిస్తే కంకి ధర రూ. 5 వరకు పెరిగింది. ప్రస్తుతం గ్రామాల్లో రూ. 5కు క్వాలిన కంకి విక్రయిస్తుండగా పట్టణాల్లో అయితే రూ. 10 వరకు పలుకుతుంది. పచ్చిమక్కలు కిలో రూ. 60 నుంచి రూ. 100 వరకు అమ్ముతున్నారు.



పోషకాల గని

మక్కలు బలవర్ధకమైన ఆహారం. వీటిలో పోషకాలు మెండుగా ఉంటాయి. కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. డైటింగ్ చేసే వారు మక్కలు తినాలని వైద్యులు సూచిస్తారు. కాల్చి ఉండక బెట్టిన కంకులు తీసుకోవడం మంచిదని చెబుతారు. మక్కల్లో కొవ్వు తక్కువగా, పీచు పదార్థాలు ఎక్కువ ఉండడం వల్ల మలబద్ధక సమస్య తీరుతుందని చెబుతారు.



రామారెడ్డి: మక్క కంకులను అమ్ముతున్న వ్యాపారులు

అమ్మకాలు బాగున్నాయి



కాల్చిన మక్క కంకుల వ్యాపారం బాగానే ఉంది. రోజు కనీస కూలీ పడుతుంది. నెల రోజుల పాటు పని దొరుకుతుంది. ఇతర ప్రాంతాల నుంచి కొనుక్కుని వచ్చి కాల్చి అమ్ముతున్నాం.

– రాజవ్వ, వ్యాపారి

రుచి బాగుంటుంది



కాల్చిన మక్క కంకులు మంచి టేస్ట్ ఉంటాయి. అందులో వర్షం పడుతున్నప్పుడు అప్పుడే కాల్చిన కంకులను వేడివేడిగా తింటే ఆ రుచే వేరు. ప్రతి సీజన్‌లో మక్కకంకులు తప్పకుండా తింటా.

– నామాల గంగాధర్, రామారెడ్డి

చేన్లల్లో కాల్చుకుంటే బాగుంటాయి



లేత మక్క కంకులు చేనుల్లో కాల్చుకుని తింటే బాగుంటాయి. చిన్నప్పుడు చేనుల్లో కాల్చుకుని తినేవాళ్లం. ఇప్పుడు తగ్గిపోయింది. ప్రతి సీజన్‌లో కాల్చిన కంకులు తింటా. అలాగే ఉడికించుకుని, వేయించుకుని తింటాం.

– కందూరి లింబాద్రి, ఇసన్నపల్లి

వైద్యసేవల వివరాలు ఇక ఆన్‌లైన్‌లో..



- జిల్లాలో 380 మంది ఏఎన్‌ఎంలకు ట్యాబ్‌ల పంపిణీ
- నెల రోజుల్లో రెండో ఏఎన్‌ఎంలకు..
- మెరుగైన సేవల కోసమేనంటున్న అధికారులు

బాన్సువాడ టౌన్(బాన్సువాడ): ప్రభుత్వ ఆస్పత్రులు వైద్యంపై ప్రజలకు నమ్మకం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఆస్పత్రులకు కార్పొరేట్ హంగులతో అన్నీ సదుపాయాలు కల్పించడానికి ప్రత్యేకదృష్టి సారించింది. వైద్యసేవలో పారదర్శకత కోసం బయోమెట్రిక్ విధానం అమలు కాబోతుంది. తాజాగా గ్రామీణ ప్రాంతాల్లోని ఉప కేంద్రాల్లో పనిచేసే ఏఎన్‌ఎంలకు ట్యాబ్‌ల వాడకంలో శిక్షణ ఇచ్చి వారికి ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నారు. జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా అన్‌మోల్ కార్యక్రమం కింద ఈ ట్యాబ్‌లు పంపిణీ చేసి గ్రామీణ వైద్యాన్ని ఇందులో నిక్షిప్తం చేయనున్నారు. ఈ ట్యాబ్‌లో ఆన్‌లైన్‌లో గర్భిణులు, బాలింతలు, శిశువులకు సంబంధించిన వివరాలు నమోదు చేయడంతో పాటు వారికి అవసరమైన ఐరన్ మాత్రలు, టీకాలు, పల్స్‌పోలియో, ఇమ్యూనైజేషన్ వంటి మొత్తం వివరాలను నమోదు చేయనున్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలను జిల్లా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తారు. కాగితాలతో అవసరం లేకుండా సమగ్ర సమాచారాన్ని పొందపరుస్తారు.

కామారెడ్డి జిల్లాలో 380 మందికి..

కామారెడ్డి జిల్లాలో 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు ఏరియా ఆస్పతులు ఉన్నాయి. జిల్లాలో మొత్తం 201 ఆరోగ్య ఉప కేంద్రాలుండగా ఇందులో 380 మంది ఏఎన్‌ఎంలు పనిచేస్తున్నారు. 253 మందికి ఏఎన్‌ఎంలకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

మెరుగైన సేవలందించేందుకే..



ప్రజలకు మెరుగైన వైద్య సేవలంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ట్యాబ్‌లను పంపిణీ చేసింది. ప్రతి ఉప కేంద్రానికి ఒక ట్యాబ్ ఇచ్చారు. ఇప్పటికే ఏఎన్‌ఎంలకు శిక్షణ ఇచ్చారు. ట్యాబ్‌ల ద్వారా గ్రామీణులను ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంది. ఏఎన్‌ఎం పనితీరు మెరుగుపడడంతో పాటు వైద్యసేవల్లో పారదర్శకత అలవడుతుంది.

– రతన్‌సింగ్, వైద్యుడు, హన్మాజీపేట్ పీహెచ్‌సీ

రికార్డుల నిర్వహణ భారం తగ్గుతుంది



యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో సమాచారం పంపడం వల్ల పనిభారం సగానికి పైగా తగ్గినట్లే. ప్రస్తుతం సబ్ సెంటర్ పరిధిలో అందిస్తున్న సేవల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని తిరిగి ఇంటికి వచ్చిన తరువాత మళ్లీ రిజిస్టర్లలో నమోదు చేసుకుంటున్నాం. ట్యాబ్‌లు వచ్చిన తరువాత పనులు సులువుగా మారాయి.

– సాయవ్వ, ఏఎన్‌ఎం, హన్మాజీపేట్

స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో మన ఆణిముత్యం

- మారుమూల గ్రామం నుంచి మలేషియా టూర్‌కు
- దేశం తరఫున ఎంపికైన జిల్లాకు చెందిన వర్ష
- భారత, తెలంగాణ సంస్కృతిపై ప్రదర్శనలు
- అందరికి ఆదర్శం వర్ష



వర్షను అభినందిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీ బీబీ పాటిల్(ఫైల్)

సాధించాలనే తపన, పట్టుదల ఆమెను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాయి. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో రాణిస్తూ మండలస్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. ఆమే.. లింగంపేట మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన వర్ష. ఈనెల 25 నుంచి 29వరకు మలేషియాలో జరిగే అంతర్జాతీయ స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాంపులో వర్ష పాల్గొంటోంది. ఈ టూర్‌కు భారతదేశం నుంచి ముగ్గురిని ఎంపిక చేయగా.. తెలంగాణ రాష్ట్రం తరఫున కామారెడ్డి జిల్లా నుంచి వర్ష ఎంపికైంది.

లింగంపేట(ఎల్లారెడ్డి) : ఐలాపూర్‌కు చెందిన కర్రె లత, కిష్టాగౌడ్ దంపతుల కూతురు వర్ష. గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి అందరికి ఆదర్శంగా నిలిచింది. పలుమార్లు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని అందరి మన్ననలు, ప్రశంసలు పొందింది. లింగంపేట బాలికల ఉన్నత పాఠశాల పీఈటీ సంధ్యారాణి ప్రోత్సాహంతో 7వ తరగతిలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరింది. అప్పటి నుంచి నేటివరకు ప్రతీ ఈవెంట్‌లో ప్రతిభను కనబర్చింది. దీంతో మలేషియా టూర్‌కు ఎంపికైంది. భారతదేశం నుంచి ముగ్గురు మలేషియా టూర్‌కు ఎంపిక కాగా అందులో మన రాష్ట్రం నుంచి వర్ష ఎంపికైంది. ఈ నెల 25 నుంచి 29 వరకు మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగే అంతర్జాతీయ క్యాంపులో ఆమె పాల్గొంటోంది. ఐలాపూర్‌కు చెందిన వర్ష స్థానిక జ్ఞానోదయ ఉన్నత పాఠశాలలో 1 నుంచి 6వ తరగతి వరకు, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివింది. ప్రస్తుతం కామారెడ్డి లోని సాందీపని కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతోంది.

మలేషియా క్యాంపులో చేపట్టే ఈవెంట్స్ :
ఈనెల 25 నుంచి 29 వరకు మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగే క్యాంపులో పలు ఈవెంట్స్‌లో వర్ష పాల్గొంటోంది. శిఖరాలు, పర్వతాలు అధిరోహించడం, దేశ చరిత్రను వివరిస్తూ ఉపన్యసించడం, తెలంగాణ వంటకాలపై ప్రజెంటేషన్, నృత్యాలు, తెలంగాణ సంస్కృతి, ఆటపాటలతో వర్ణించడం, భారతదేశ కట్టుబాటులను వివరించడం, పలు కార్యక్రమాల్లో పాల్గొనునుంది.

వర్ష సాధించిన విజయాలు :
- భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణురాలైంది.
- 2013 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లాస్థాయి పరేడ్‌లో పాల్గొని ప్రతిభ కనబర్చింది.
- 2014 హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి గణతంత్ర వేడుక పరేడ్‌లో ప్రతిభ కనబర్చింది.
- 2016–17లో కర్నాటక రాష్ట్రంలోని మైసూర్‌లో జరిగిన 17వ అంతర్జాతీయ జంబోరికి ఎంపికై అక్కడ ప్రతిభను కనబర్చి అందరి మన్ననలను పొందింది. ఇందులో తెలంగాణ రాష్ట్రం నుంచి కమాండర్‌గా బాధ్యతలు నిర్వహించింది. ఇక్కడ డిసెంబర్ 29 నుంచి జనవరి 4 వరకు పలు కార్యక్రమాల్లో పాల్గొంది.

ఐపీఎస్ సాధించడమే లక్ష్యం..



చదువుతో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో అంతర్జాతీయ స్థాయికి ఎదగడం సంతోషంగా ఉంది. మరింత కష్టపడి ఐపీఎస్ సాధించాలని లక్ష్యంతో ముందుకెళ్తున్నాను. ప్రభుత్వం సహాయం అందించి మెరుగైన శిక్షణ ఇప్పించాలి. దేశ కీర్తి ప్రతిష్ఠలు పెంచడానికి కృషి చేస్తాను. నా ఎదుగుదలకు సహకరిస్తున్న తల్లిదండ్రులు,ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు.

రెండు జిల్లాల్లోని కొత్త మండలాల్లో ఏర్పడిన నూతన కస్తూర్బాలు	11
మొత్తం సీట్లు	1,320
ఇప్పటివరకు భర్తీ అయినవి	500 లకు కూడా మించలేదు

విద్యార్థినులు కావలెను..!



మోర్తాడ్(బాల్కొండ):

నూతనంగా ఏర్పాటైన కస్తూర్బా పాఠశాలలు ఆలస్యంగా ప్రారంభం కావడంతో విద్యార్థుల సంఖ్య అంతంత మాత్రంగానే ఉంది. దీంతో కనీసం సగం సీట్లయినా భర్తీ చేసుకోవాలని ఉన్నతాధికారులు కస్తూర్బా నిర్వాహకులను ఆదేశించడంతో విద్యార్థుల సంఖ్యను పెంచుకునేందుకు స్పెషల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు కసరత్తు చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశించడంతో ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం వెతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిజామాబాద్ జిల్లాల్లో ఏర్గట్ల, మెండోరా, ముప్కాల్, రుద్రూర్, ఇందల్వాయి, మోపాల్, నిజామాబాద్ దక్షిణం, నిజామాబాద్ ఉత్తర మండలాలు ఏర్పడ్డాయి. అయితే నిజామాబాద్ దక్షిణ, ఉత్తర మండలాలను మినహాయించి మిగిలిన ఆరు మండలాలకు కొత్తగా కస్తూర్బా పాఠశాలలను ప్రభుత్వం మంజూరు చేసింది. అలాగే కామారెడ్డి జిల్లాలో రామారెడ్డి, రాజంపేట్, పెద్ద కొడప్‌గల్, బీబీపేట్, నస్రూల్లాబాద్ మండలాల్లోనూ కొత్త కస్తూర్బాలు ఏర్పడ్డాయి. ఈ కొత్త కస్తూర్బా పాఠశాలల్లో పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన అందిస్తున్నారు. ప్రస్తుతం 5 నుంచి ఏడో తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఒక్కో తరగతిలో 40 మంది విద్యార్థులకు పాఠశాల మొత్తంలో 120 సీట్లు ఉన్నాయి. 2017–18 విద్యా సంవత్సరానికి సంబంధించి అన్ని పాఠశాలల్లో గడిచిన జూన్ 13 నుంచి తరగతులు ప్రారంభించారు. అయితే కొత్త కస్తూర్బా పాఠశాలల మంజూరులో జాప్యం, సిబ్బంది భర్తీలో కొంత ఆలస్యం కావడంతో 10 రోజుల కిందనే పాఠశాలలు ప్రారంభించారు.

సగం సీట్లే భర్తీ..

ఒక్కో పాఠశాలలో 120 సీట్లు ఉండగా ఏర్గట్ల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 34 నమోదైంది. మెండోరా, ముప్కాల్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 50కి మించలేదు. రుద్రూర్, ఇందల్వాయి, మోపాల్ పాఠశాలల పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నా ఆ పాఠశాలల్లోను విద్యార్థుల సంఖ్య సగమే ఉంది. 120 సీట్లు ఉన్న పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కనీసం 100 వరకు ఉండాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య తగిన విధంగా లేకపోతే వచ్చే ఏడాది మరింత ఇబ్బంది ఉంటుందనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరంలోనే విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలని అధికారులు ఆదేశించారు. దీంతో కొత్త కస్తూర్బాలకు ఇటీవల నియమితులైన ప్రత్యేక అధికారులు, సీఆర్‌టీలు రంగంలోకి దిగారు.

ప్రచార బాట..

కొత్త కస్తూర్బా పాఠశాలల్లో ప్రవేశాల కోసం నిర్వాహకులు కొత్త మండలాల్లోనే కాకుండా పొరుగు మండలాల్లో కూడా ప్రచారం నిర్వహిస్తున్నారు. తమ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన అందించడంతో పాటు విద్యార్థినులకు కుట్లు, అల్లికలు ఇతర రంగాల్లో నైపుణ్యం పెంపొందించడానికి శిక్షణ ఇస్తున్నట్లు విద్యార్థినుల తల్లితండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాక ఉచిత వసతి, పౌష్టిక ఆహారం అందిస్తున్నామని కూడా ఉపాధ్యాయుల బృందం చెబుతుంది. విద్యార్థుల సంఖ్య పెంచుకోవడానికి గ్రామాభివృద్ధి కమిటీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలు శాఖల ఉద్యోగుల సహకారం తీసుకుంటున్నారు. అయితే పాఠశాలలు ఆరంభమై రెండు నెలలు దాటిన పరిస్థితుల్లో కొత్త కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడం నిర్వాహకులకు ఇబ్బంది అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇబ్బం ది అయినా పాఠశాలల భవితవ్యం ప్రశ్నార్థకం కాకూడదనే ఉద్దేశ్యంతో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడం కోసం ప్రయత్నం తప్పదని నిర్వాహకులు చెబుతున్నారు.

- కొత్త కస్తూర్బాల్లో ప్రవేశాలు లేక ఇక్కట్లు
- పాఠశాలలు ఆలస్యంగా ప్రారంభం కావడంతోనే..
- ప్రవేశాల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయుల కసరత్తు
- విద్యార్థినుల తల్లిదండ్రులకు అవగాహన

జిల్లాల పునర్విభజనలో భాగంగా ఏర్పాటైన కొత్త మండలాల్లో నూతన కస్తూర్బా పాఠశాలలను ఏర్పాటు చేశారు. అయితే పాఠశాలలు ఆలస్యంగా ప్రారంభం కావడంతో ఆశించిన స్థాయిలో విద్యార్థులు చేరలేదు. దీంతో కనీసం సగం సీట్లయినా భర్తీ చేసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో విద్యార్థుల సంఖ్యను పెంచుకునేందుకు ఉపాధ్యాయులు కసరత్తు చేస్తున్నారు. విద్యార్థినుల తల్లిదండ్రులకు కస్తూర్బాల్లో సౌకర్యాలు, విద్యాబోధనపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్నారు.



ఏర్గట్లలో గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహిస్తున్న కస్తూర్బా పాఠశాల నిర్వాహకులు

సీట్లు ఎక్కువ.. విద్యార్థులు తక్కువ..

కొత్తగా ఏర్పాటైన కస్తూర్బా పాఠశాలల్లో 5 నుంచి ఏడో తరగతి వరకు బోధన అందిస్తున్నారు. తరగతికి 40 విద్యార్థుల చొప్పున పాఠశాలలో 120 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించవచ్చు. రెండుజిల్లాల్లో కొత్తగా ఏర్పడిన కస్తూర్బా పాఠశాలలు 11 కాగా 1,320 మంది విద్యార్థులకు సీట్లు ఉండగా, ఇప్పటివరకు ప్రతి పాఠశాలలో 35 నుంచి 60 మంది విద్యార్థులు మాత్రమే అడ్మిషన్లు పొందారు. 1,320 సీట్లకు గాను ఇప్పటివరకు భర్తీ అయినవి 500లకు మించలేదు. అంటే సగం సీట్లు కూడా భర్తీ కాలేకపోయాయి.

బాల్కొండ : నూతనంగా ఏర్పడిన మెండోరా మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాల కోసం ఉపాధ్యాయులు ప్రచారం చేస్తున్నారు. ప్రతి తరగతిలో 40 మంది విద్యార్థులుండాల్సి ఉండగా పాఠశాల మొత్తంలో ఇప్పటివరకు 23 మంది విద్యార్థులే చేరారు. దీన్ని బట్టి విద్యార్థుల సంఖ్య ఎంత తక్కువగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇటీవలే పాఠశాలను సందర్శించిన డీఈవో సైతం విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. దీంతో నిర్వాహకులు ప్రచార బాట పట్టారు.

ఇంటింటికీ తిరుగుతున్నాం..

–పద్మ, ప్రత్యేకాధికారిణి, బాల్కొండ



కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థినులను చేర్పించాలని ఇంటింటికీ తిరుగుతున్నాం. పాఠశాలల్లో సౌకర్యాలు, విద్యాబోధనపై. ఆంగ్ల మాధ్యమంపై తల్లిదండ్రులకు వివరిస్తున్నాం. పాఠశాలలు ఆలస్యంగా ప్రారంభం కావడంతో విద్యార్థులు వేరే పాఠశాలల్లో చేరారు.

కంది పంటలో మెలకువలు



మెండోరాలో సాగవుతున్న కంది

బాల్కొండ: కంది పంట పప్పు ధాన్యాల్లో ప్రధాన పంట. కంది పంటను నీటి వసతి గల ప్రాంతాల్లో తొలకరి వర్షాలు కురవగానే తక్కువ కాల పరిమితి గల పైర్లు సాగు చేసి దాని తరవాత రబీలో కూడ సాగు చేసుకోవచ్చు. ప్రస్తుతం కంది పంటలో చేపట్ట వలిసిన సస్య రక్షణ చర్యలను గురించి బాల్కొండ వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి రైతులకు పలు సూచనలు సలహాలు చేస్తున్నారు.

నీటి యాజమాన్యం:

ఖరీప్‌లో వర్షధారంగా కంది పంటను పండించనట్లయితే పూత, కాత దశలో వర్షాలు లేనట్లయితే 1 లేదా 2 నీటి తడులు ఇవ్వాలి. రబీలోనైతే రెండు, మూడు తడులివ్వాలి. ఈ తడులు ఒకటి మొగ్గ రావాడానికి ముందు, మరొకటి కాయ ఏర్పాటు అయ్యేటప్పుడు ఇవ్వాలి. కంది పంటకు నీరు ఎక్కువ కాకుండా, ఎండుకు గురికాకుండ చూడాలి. లేనిచో పూత రాలిపోతుంది. ఎండుకు గురైతే యూరియా 20 గ్రాములు లేదా 10 గ్రాముల మల్టీ 3 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే పూత రాలకుండ ఉంటుంది.

చీడపీడలు:

ఆకుచుట్టు పురుగు : ఇది ఆకు పూతలను చుట్టూగా చుట్టి లోపలి నుంచి పత్రహరితాన్ని గీకి తింటుంది. దీని ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే మోనోక్రోటోఫాస్1.6 మిల్లీలీటర్లు లేదా 2 మిల్లీ లీటర్ల క్వినాల్‌ఫాస్ లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల నీటిని పిచికారి చేయాలి.

కాయతొలిచేపురుగు : పురుగు పూత, పిందె దశలో కాయలకు రంధ్రాలు చేసి గింజలను తింటు ఒక కాయ నుంచి మరొక కాయకు ఆశిస్తుంది. దీని నివారణకు ఈక్రింది సమగ్ర సస్య రక్షణ చర్యలను చేపట్టాలి.

- వేసవిలో లోతు దుక్కులు దున్నాలి. దీని వల్ల పురుగు కోశస్థదశలు బయట పడి పక్షులు తినడం వలన చనిపోతాయి.
- జొన్న, సోయా చిక్కుడు, నువ్వులు, మినుము లేదా ఉలవలు వంటి పంటలతో పంట మార్పిడి చేయాలి
- పెసర లేదా మినుము వంటి పంటలను ఖరీప్‌లో 7 సాళ్లు, రబీలో 3 సాళ్లు అంతర్ పంటగా వేయడం వలన పరాన్న జీవులు వృద్ధి చెందుతాయి.
- పైరు విత్తిన తరువాత 90-100 రోజుల్లో కొమ్మల చిగుళ్లను కత్తిరించాలి.
- పచ్చపురుగు తట్టుకునే ఎల్.ఆర్.జీ 41 రకాన్ని సాగు చేయాలి.
- లింగాకర్షణ లేదా పక్షి ఆకర్షణ ఎరలను ఏర్పాటు చేయాలి
- పురుగు గుడ్డు లేదా తొలి దశలో 5 శాతం వేప గింజల కషాయాన్ని పిచికారి చేయాలి.
- ఎకారానికి 200 లార్వాలకి సమానమైన ఎన్‌పీబీవీ ద్రావణాన్ని లేదా ఎకరానికి 200 లీటర్లు నీటిలో కలిపి వారం తేడాతో రెండు సార్లు పిచికారి చేయాలి.
- బాగా ఎదిగిన పురుగులను ఏరి వేయాలి.
- పైరుమొగ్గ , తొలి పూత దశలో ఉన్నప్పుడు క్లోరిపైరిపాస్ 2.5 మిల్లీ లీటర్లు లేదా క్వినాల్ ఫాస్ 2 మిల్లీ లీటర్లు లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ఆ తరువాత కూడ పురుగు తగ్గనట్లయితే ఇండాక్సాకార్బ్ 1 మిల్లీలీటర్లు లేదా సైఫనోశాడ్ 0.3 మిల్లీ లీటర్లు నీటికి కలిపి పిచికారి చేయాలి.

కాయఈగ : పురుగు కాయ లోపలే ఉండే గింజలను తింటుంది. నష్టం బయటకు కనిపించదు. కావున పింద దశలో 5% వేప గింజల కషాయం పిచికారి చేయాలి. డైమిథోయెట్ 2 మిల్లీలీటర్లు లేదా ప్రొపెనోఫాస్ 2మిలీ. లీటరు నీటికి కలిపి ఎకరాకి 200లీ. నీటిని పిచికారి చేయాలి.

తెగుళ్లు:

ఎండు తెగులు: ఈ తెగుళ్ల సోకిన మొక్కలు పూర్తిగా వాడిపోయి ఎండిపోతాయి. ఎండిన మొక్కలకు పీకి చీల్చి చూసినట్లయితే గోధుమ రంగు నిలువు చారలు ఉంటాయి. ఈ తెగులు నివారణకు మందులు లేవు.

మాక్రోఫోమినా ఎండు తెగులు : ముదురు మొక్కల కాండంపై కండె ఆకారంలో గోధుమ రంగు మచ్చలు కనిపిస్తాయి. ఈ గోధుమ రంగు మచ్చలు మధ్య భాగాన తెలుపు రంగు వలయం ఉంటుంది. ఈ తెగులు సోకిన మొక్కలు మొత్తం ఎండిపోతాయి. నివారణకు పంటమార్పిడి చేయడం, తట్టుకునే రకాలను ఎంచుకోవడం లాంటివి పాటించాలి.

వెర్రి తెగులు : ఈ వైరస్ సోకితే చిన్న, చిన్న ఆకులు గుబురుగా ఏర్పాడుతాయి. పూత, కాయ రాదు. ఈ తెగుళ్ల నల్లి ద్వార ఒక మొక్క నుంచి మరొక మొక్కకు వ్యాపిస్తుంది. దీని నివారణకు పంట మార్పిడి చేయడం లేదా తట్టుకునే రకాలను ఎంపిక చేసుకోవాలి.

నివేదికలో కదలిక !

- మళ్లీ తెరపైకి పశుసంవర్ధకశాఖ అధికారి సరెండర్ వ్యవహారం..
- నేడో.. రేపో బదిలీ ఉత్తర్వులు వెలువడే అవకాశం..?



జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఎల్లన్న

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్) :

జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ టి ఎల్లన్నపై గతంతో విధులు నిర్వర్తించిన కలెక్టర్ డాక్టర్ యోగితారాణా ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో కదలిక వచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలు నిలిపివేసిన తరుణంలో ఎల్లన్న బదిలీ దస్త్రంపై నేడో.. రేపో సీఎం సంతకం చేయనున్నట్లు సమాచారం. జులై 29న జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి ఎల్లన్నను ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ అప్పటి కలెక్టర్ యోగితారాణా ప్రతిపాదించిన విషయం తెలిసిందే. సరెండర్ వ్యవహారం అప్పట్లో జిల్లాలో పెద్ద దుమారమే లేపింది. కలెక్టర్ ప్రభుత్వానికి సరెండర్ చేయడంతో ఎల్లన్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారుల అసోసియేషన్‌ను ఆశ్రయించారు. ఈవిషయమై అసోసియేషన్ నేరుగా ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్‌ను కలిసి ఒత్తిడి చేసినట్లు తెలిసింది. అంతేగాకుండా మండల పశువైద్యుల అసోసియేషన్‌సైతం ఇదే వ్యవహారంలో హైదరాబాద్ పయనమైంది. విషయం తెలుసుకున్న కలెక్టర్ కార్యాలయ వర్గాలు మండల పశువైద్యులకు ఫోన్ చేసి తిరిగి రావాలని కోరారు. వారు నేరుగా కలెక్టరేట్‌కు వచ్చి అక్కడ చర్చలు జరిపారు. డాక్టర్ ఎల్లన్న సరెండర్‌కు గల కారణాలను కలెక్టర్ వారికి చర్చల్లో వివరించినట్లు తెలిసింది. ఈ వ్యవహారం చినికిచినికి గాలివానలా మారడంతో ఇందులో శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమస్య సద్దుమణిగేలా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం గొర్రెల పంపిణీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం ఈ స్కీంనకు అంతరాయం కలగవద్దనే ఉద్దేశ్యంతో ఎల్లన్నను అక్కడే విధులు నిర్వర్తించాలని అప్పుడే ఆదేశాలు జారీచేశారు. ఆగస్ట్ 1వ తేదీ నుంచి జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారిగా ఎల్లన్న జిల్లాలోనే విధులు నిర్వర్తిస్తున్నారు.

కాగా ప్రస్తుతం గొర్రెల పంపిణీ పథకంలో జిల్లా రెండోస్థానంలో ఉంది. అదే పర్సంటేజీ ప్రకారం చూస్తే మొదటిస్థానంలో ఉందని సంబంధిత శాఖ అధికారులు తెలిపారు.

నేడో.. రేపో ఉత్తర్వులు వచ్చే అవకాశం?

జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఎల్లన్న సరెండర్ వ్యవహారం తాజాగా మళ్లీ తెరపైకి వచ్చినట్లు తెలిసింది. ఆ అధికారిని మంచిర్యాల్ జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారిగా బదిలీ చేయనున్నట్లు వినికిడి. ఇక్కడికి సిద్ధిపేట్ జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి బదిలీపై వస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలు నిలిపివేసిన తరుణంలో ఎల్లన్న బదిలీ దస్త్రంపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సంతకం చేయాల్సి ఉంటుంది.నేడో.. రేపో ఈ దస్త్రం సీఎం వద్దకు వెళ్లనున్నట్లు తెలిసింది. సోమవారం సాయంత్రం వరకు ఈ విషయంపై క్లారిటీ వస్తుందని కార్యాలయ వర్గాలు తెలిపాయి.

అసలు లొల్లికి కారణమిదేనా?

గొర్రెలను కొనుగోలు చేసేందుకు మన జిల్లాకు అనంతపురంను కేటాయించిన విషయంతెలిసిందే. గొర్రెల కొనుగోలు, డబ్బుల చెల్లింపు, తదితర వ్యవహారాలను పర్యవేక్షించేందుకు, స్కీం పారదర్శకంగా కొనసాగేందుకు అప్పటి కలెక్టర్ ఆరుగురు పంచాయతీ కార్యదర్శులను నియమించారు. వీరి నియామకాన్ని మండల పశు వైద్యాధికారులు సహా అందరూ వ్యతిరేకించారు. గెజిటెడ్ ఆఫీసర్లమైన తమపై పంచాయతీ కార్యదర్శుల పెత్తనమేంటని గుర్రుగా ఉన్నారు. అంతేగాకుండా గొర్రెల కొనుగోళ్ల సమయంలో పంచాయతీ కార్యదర్శులు కమీషన్లు తీసుకుంటుండగా పశువైద్యులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని వీడియో చిత్రీకరించారు. ఇదే వ్యవహారాన్ని అసోసియేషన్లు సంయుక్తంగా సాక్ష్యాధారాలతో ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్ ముందుంచినట్లు సమాచారం.

'సాగర్' లోకి పెరిగిన ఇన్‌ఫ్లో

– కొనసాగుతున్న నీటివిడుదల




సింగితం రిజర్వాయర్‌నుంచి విడుదలవుతున్న నీరు

నిజాంసాగర్(జుక్కల్): వారం రోజుల నుంచి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఆదివారం 1,247 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కురుస్తున్న వర్షాలకు పసుపు వాగు ద్వారా ప్రాజెక్టులోని వరదనీరు ఇన్‌ఫ్లోగా వస్తోంది. అలాగే జిల్లాలోని పోచారం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకోవడంతో పాటు ప్రాజెక్టు అలుగు పై నుంచి వరదనీరు పొంగిపొర్లే అవకాశం ఉంది. ప్రాజెక్టులోకి మరింత వరదనీరు వచ్చి చేరనుంది.

సింగితం గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

వర్ని, బాన్సువాడ, గాంధారి మండలాల్లో కురుస్తున్న వర్షాలకు మండలంలోని సింగితం రిజర్వాయర్‌లోకి వరదనీటి ప్రవాహం కొనసాగుతుంది. రిజర్వాయర్‌లోకి 663 క్యూసెక్కుల మేర వరదనీరు రావడంతో మూడు వరదగేట్ల ద్వారా నీటిని ప్రధాన కాలువకు వదులుతున్నారు. సింగితం రిజర్వాయర్ ద్వారా విడుదల చేస్తున్న వరదనీరు బోధన్, నిజామాబాద్ పట్టణ ప్రాంతాల ప్రజలకు త్రాగునీరందించే బెల్లాల్, అలీసాగర్ రిజర్వాయర్‌ను పూర్తిస్థాయి నీటితో నింపింది.

కల్యాణి ప్రాజెక్టుకు లీకేజీలు



గేట్ల నుంచి లీకవుతున్న నీరు

ఎల్లారెడ్డిరూరల్ (ఎల్లారెడ్డి) : మండలంలోని తిమ్మారెడ్డి శివారులో నిర్మించిన కల్యాణి ప్రాజెక్టు నుంచి నీరు లీకవుతుంది. వరదగేట్లకు గ్రీసింగ్, ఆయిల్ లేక పోవడం వలన వరద గేట్లు లేవడం లేదు. దీ ంతో వరద నీరు వరద గేట్లపై నుంచి పారుతుంది. ప్రాజెక్టుగేట్లకు లీకేజీలు ఉండడంతో నీరు వృ థాగా పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. నీటి పారుదల శాఖ అధికారులు వరద గేట్లకు మరమ్మతులు చేసి నీరు వృథా కాకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

అంకాపూర్‌ను సందర్శించిన కరీంనగర్ రైతులు



వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తున్న కరీంనగర్ జిల్లా రైతులు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాన్ని కరీంనగర్ జిల్లా మాన కొండూర్ మండలం లలితాపూర్ గ్రామ రైతులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు గ్రామంలోని పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అంకాపూర్ రైతులు సాగు విధానంలో అనుసరిస్తున్న పద్ధతులను గ్రామ గురడి రెడ్డి కాపు సంఘం కార్యదర్శి కేకే భాజన్నను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పాలి హౌస్, విత్తన శుద్ధి కర్మగారాలు, నీటి నిలువు తొట్టెలను ఈ సందర్భంగా రైతులు పరిశీలించారు. సందర్శించిన వారిలో రైతులు ఓదేలు, పాకాల మల్లా రెడ్డి, వెల్మ రెడ్డి, రామ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సదయ్య, కొమరయ్య తదితరులున్నారు.


వేరుశనగలో సస్యరక్షణ చర్యలు

బాల్కొండ : వేరుశనగ పంటలో 20 నుంచి 60 రోజుల వ్యవధిలో అనేక రకాల తెగుళ్లు.. పురుగులు పంటను ఆశిస్తాయి. దీంతో పంట దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని బాల్కొండ వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి సూచిస్తున్నారు. వేరుశనగకు ప్రధానంగా ఆకు ముడత, ఎర్ర గొంగళి పురుగులు,వేరు పురుగులు, వ్యాపిస్తాయని తెలిపారు. వాటి నివారణకు చేపట్టవలిసిన చర్యలను గురించి సూచించారు.

ఆకు ముడత : తామర పురుగులు, పచ్చ దోమలు ఆకుల కింది భాగన రసం పీ్చడం వలన ఆకులు ముడ్చుకుని మొక్కలు గిడసబారిపోతాయి. ఆకుల అడుగు భాగన గోధుమ రంగు మచ్చలు ఏర్పాడుతాయి. తామర పురుగు నివారణకు పిప్రోల్ 400 మిల్లీ లీటర్లు ఒక లీటర్ వేప నూనెతో కలిసి 200 లీటర్లతో ఎకరానికి పిచికారి చేయాలి. పచ్చదోమ నివారణ కోసం 300 గ్రాముల ఎసిఫేట్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

ఎర్ర గొంగళి పురుగు : లార్వా దశలో ఉండే పురుగులు ఆకుల్లో పత్రహరితాన్ని తింటాయి. ఎదిగిన పురుగులు ఆకులను తినేసి కొమ్మలను, మొదళ్లను మాత్రమే మిగుల్చుతాయి. నివారణకు ప్రధానంగా ఆముదం పంటను ఎరగా వేసి నివారించ వచ్చు. లేదా 300 గ్రామలు ఎసీఫేట్ 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరానికి పిచి కారి చేయాలి.

వేరు పురుగులు : ఇసుక నేలల్లో ఈ పురుగులు ఎక్కువగా ఆశిస్తాయి. పురుగులు నేలపై నివసిస్తు.. వేర్లను కొరికి వేయడం వలన మొక్కలు నిలువుగానే వాడి పోతాయి. తరువాత మొక్కలు ఎండి పోతాయి. డైనియాటల్ 200 నుంచి 250 మిల్లి లీటర్లు ఇసుకలో కలిసి చల్లాలి.



సింగూరు నుంచి నీటి కేటాయింపులు (టీఎంసీల్లో)

'సింగూరు' సంక్షిప్తంగా..

- ఆయకట్టు : **40** వేల ఎకరాలు
- ప్రయోజనం పొందే మండలాలు : **4** (పుల్కల్, అందోలు, సదాశివపేట, మునిపల్లి)
- **44** గ్రామాలకు ప్రయోజనం
- కాల్వల పొడవు : **197** కి.మీ.
- ఎడమ కాలువ పొడవు : **24.15** కి.మీ
- ప్రధాన కాలువ పొడవు : **24.10** కి.మీ

సాక్షి ప్రత్యేకం



పడావు నేలల్లో..

సింగూరు పరవళ్లు

40 ఏళ్ల తర్వాత.. 40 వేల ఎకరాలకు.. - కాళేశ్వరం ద్వారా మరో 35వేల ఎకరాలకు నీరు

సంగారెడ్డి నుంచి కల్వల మల్లికార్జున్‌రెడ్డి :

ఉమ్మడి మెదక్ జిల్లా మీదుగా 120 కిలో మీటర్ల పొడవునా ప్రవహిస్తున్న గోదావరి ఉపనది మంజీరాపై 1976లో 'సింగూరు ప్రాజెక్టు' నిర్మించారు. మంజీర పరీవాహక ప్రాంతంలో నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. నిజాం హయాంలో నిర్మితమైన ఘణపూర్, నిజాంసాగర్ పరిధిలోని ఆయకట్టును స్థిరీకరించడం కూడా ప్రాజెక్టు లక్ష్యాల్లో ఒకటి. ప్రాజెక్టు పూర్తయినా సాగునీటి కాలువలు తవ్వకుండా.. హైదరాబాద్ జంట నగరాల తాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టు నీటిని వినియోగించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి 40 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 1980 అక్టోబర్ 31న జీఓ 455ను విడుదల చేశారు. అయితే సాగునీరు ఇచ్చే దిశగా అప్పటి ప్రభుత్వాలు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు.

వైఎస్ చేతుల మీదుగా..!

సింగూరు నీళ్లను సాగునీటి అవసరాలకు విడుదల చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు ఆందోళనలు జరిగాయి. ఎన్నికల హామీలో భాగంగా నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి 2006 జూన్ 7న రూ.88.99 కోట్ల అంచనాతో కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతోపాటుగా ఎత్తిపోతలకు రూ.32.68 కోట్లు కలుపుకుని మొత్తంగా 121.67 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. తొలి తెలంగాణ ప్రభుత్వంలో నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన టి.హరీశ్‌రావు చొరవతో కాలువల పనులు పూర్తి కాగా.. ప్రస్తుతం గేట్ల మరమ్మతు పనులు పూర్తి కావొచ్చాయి.

తొలిసారిగా పంట పొలాలకు...

ప్రాజెక్టు చరిత్రలో తొలిసారి గత ఏడాది యాసంగిలో కాలువలు, చెరువుల ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది కూడా నాలుగు మండలాల్లోని 44 గ్రామాల పరిధిలో 40వేల ఆయకట్టుకు నీరు అందించడం లక్ష్యంగా నీటిని విడుదల చేశారు. వరి, జొన్న, మొక్కజొన్న, కూరగాయల సాగుతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తోంది. ఉపాధి వేటలో హైదరాబాద్ వలస వెళ్లిన కుటుంబాలు తిరిగొస్తున్నాయి. సింగూరు జలాశయంలో గతేడాది 59.06లక్షల చేప పిల్లలను వదిలారు.




'సింగూరు' ప్రత్యేకత

గోదావరికి ఉపనది అయిన మంజీరా నదిపై పుల్కల్ మండలం సింగూరు వద్ద 29.91 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో 1976లో ఈ ప్రాజెక్టు నిర్మించారు. రూ.29.95 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పూర్తయ్యే నాటికి రూ.130 కోట్లకు చేరింది. ఎర్త్‌డ్యాం, స్పిల్‌వే, పవర్ హౌస్ నిర్మాణం పూర్తయిన తర్వాత.. 1999లో తొలిసారిగా ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేశారు. ఆ తర్వాత మంజీరాపై పుల్కుర్తి, సింగూరు వద్ద వంతెనలు నిర్మించారు. ఎర్త్‌డ్యాం మొత్తం పొడవు 7.11 కి.మీ.. గేట్లకు ఎడమవైపున 3.993 కిలోమీటర్లు, కుడివైపున 3.120 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. 327 మీటర్ల పొడవున ఉన్న రాతి కట్టడంపై 17 గేట్లను ఏర్పాటు చేశారు.

ఐదేళ్లలో సింగూరు ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో (మిలియన్ ఘనపుటడుగుల్లో)

సంవత్సరం	ఇన్‌ఫ్లో	ఔట్‌ఫ్లో
2012-13	6,082	11,639
2013-14	27,516	8,798
2014-15	4,122	87,600
2015-16	2,061	5,854
2016-17	1,05,987	88,798



అత్యధిక జిల్లాల్లో జోరుతగ్గిన హరితహారం.. ఇప్పటికీ 'లక్ష్యం'లో సగమే పూర్తి

సూర్యాపేట నుంచి నాగరాజు కాకోళ్ల :

హరితహారం అనుకున్నంత వేగంగా సాగడం లేదు. మూడో విడత లక్ష్యంలో కేవలం 58 శాతం మాత్రమే పూర్తయింది. ఈ విడతలో అన్ని జిల్లాల్లో 37.90 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా హైదరాబాద్ సహా 30 జిల్లాల్లో ఇప్పటివరకు 22.17 కోట్ల మొక్కలనే నాటగలిగారు. ఖమ్మం జిల్లాలో లక్ష్యం మేర మొక్కలు నాటగా సంగారెడ్డి జిల్లా హరితహారంలో బాగా వెనుకబడి ఉంది.

రాష్ట్ర వ్యాప్తంగా 24 శాతం మేర ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచేందుకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.. మొత్తంగా 230 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. అటవీ ప్రాంతంలో 100 కోట్ల మొక్కలు, మరో 130 కోట్ల మొక్కలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నాటాలని నిర్ణయించారు. మొదటి విడతలో 15.86 కోట్లు, రెండో విడతలో 31.67 కోట్ల మొక్కలను నాటారు.

లక్ష్యంలో 50 శాతమే..

సూర్యాపేట, మహబూబాబాద్, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, సిద్దిపేట, వనపర్తి, మహబూబ్‌నగర్, మెదక్, వికారాబాద్, నిర్మల్, భూపాలపల్లి, గద్వాల, సంగారెడ్డి జిల్లాల్లో ఇచ్చిన లక్ష్యంలో 50 శాతంలోపు మొక్కలు మాత్రమే నాటారు.


ఇంకా 15 కోట్ల మొక్కలు

ఇంకా 42 శాతం మొక్కలు.. అంటే 15.73 కోట్ల మొక్కలు నాటాల్సి ఉంది. సెప్టెంబర్ వరకు వర్షాకాలం పూర్తవుతుంది. అప్పటిలోగా మిగతా 15.73 కోట్ల మొక్కలు నాటడంలో అధికార యంత్రాంగం సఫలం అవుతుందా లేదా అనేది వేచి చూడాలి.


"వర్షాభావం కారణంగా డిసెంబర్ మాసాంతం వరకు మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగించే అవకాశాలు ఉన్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

హరితహారంలో ఖమ్మం జిల్లా తర్వాత జనగామ, ఆదిలాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, నిజామాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి.

హరితహారం కార్యక్రమం ముందుకు సాగకపోవడానికి తీవ్ర వర్షాభావ పరిస్థితులే కారణంగా తెలుస్తోంది. రెండో విడతలో నాటిన చాలా వరకు మొక్కలు పరిరక్షణ లేక ఎండిపోయిన విషయం తెలిసిందే."



- 58%: మూడో విడతలో ఇప్పటివరకు నాటిన మొక్కల శాతం
- 42%: మొత్తం 31 జిల్లాల్లో నాటాల్సిన మొక్కల శాతం



13 50 శాతం లోపు మొక్కలు నాటిన జిల్లాలు రాష్ట్రంలో 13 ఉన్నాయి.

17 రాష్ట్రంలో 17 జిల్లాల్లో 50 శాతానికిపైగా మొక్కలు నాటారు.

హరితహారంలో వెనుకబడిన కొన్ని జిల్లాలు..

జిల్లా	లక్ష్యం	నాటినవి (లక్షల్లో)
సిద్దిపేట	200.00	78.29
వనపర్తి	80.00	41.10
మహబూబ్‌నగర్	200.00	59.77
మెదక్	130.00	70.94
వికారాబాద్	125.00	45.82
నిర్మల్	100.00	33.12
భూపాలపల్లి	115.00	72.40
గద్వాల	80.00	53.47



వెండితెర



అర్జున్‌రెడ్డి
ప్రియా 70ఎంఎం(కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

ఫిదా
ప్రియాఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
దర్శన్ డీలక్స్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

వివేకం
శాంతి (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

మెడికల్ అసోసియేషన్ మండలాధ్యక్షుడిగా కృష్ణమూర్తి



మాచారెడ్డి: మెడికల్ అసోసియేషన్ మాచారెడ్డి మండల అధ్యక్షుడిగా విశ్వనాథుల కృష్ణమూర్తిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా అరిగె శ్రీనివాస్, కోశాధికారిగా సత్యనారాయణరావు, సలహాదారులుగా సిద్దంశెట్టి రమేశ్, నీల రమేశ్, భూస శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ప్రశాంత్, భూమేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కృష్ణమూర్తి మాట్లాడారు.

88వ రోజుకు చేరిన రిలేదీక్షలు



దీక్షలో పాల్గొన్న పోశమ్మల సంఘం ప్రతినిధులు

దోమకొండ: మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ వివిధ పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 88వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో గ్రామానికి చెందిన పోశమ్మల సంఘం ప్రతినిధులు పెద్ద రాగుల సాయిలు, పోశయ్య, గంగారపు రాములు, గంగారాం, రాజయ్య, చిన్న రాగుల పోశయ్య తదితరులు కూర్చున్నారు. వీరికి జేఏసీ ప్రతినిధులు శ్యాంరెడ్డి, రాజేష్, బుర్రి రవికుమార్, సందెల రాజు, ఉస్మాన్, నారాయణ, లింగం, స్వామి తదితరులు ఈ సందర్భంగా సంఘీభావం తెలియజేశారు.

కుంకుమ పూజలు

కామారెడ్డి క్రైం: కామారెడ్డి మండలం దేవునిపల్లి గ్రామంలోని విద్యుత్‌నగర్ కాలనీలో శివ గణేశ్ యూత్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఆదివారం వినాయక మండపంలో సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మహిళలు

డిటెన్షన్ అమలు చేస్తే ఉద్యమం తప్పదు

కామారెడ్డి అర్బన్: డిటెన్షన్ విధానాన్ని అమలు చేస్తే మరో ఉద్యమం తప్పదని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వేణు ఆరోపించారు. ఆదివారం కామారెడ్డిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.ప్రవీణ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న సంస్కరణలు నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని డిటెన్షన్ విధానంతో విద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెలిమెల భానుప్రసాద్, సహాయ కార్యదర్శి నరేశ్, కోశాధికారి పృథ్వీరాజ్, కార్యవర్గ సభ్యులు నరేశ్, సాయి, భవిత్, సుమంత్, భరత్, సందీప్, నయీం తదితరులు మాట్లాడారు.



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేణు

రోడ్డు ప్రమాదాలను నివారించాలి



భిక్కనూరు సీఐకి వినతిపత్రం అందజేస్తున్న జాగృతి ప్రతినిధులు

భిక్కనూరు: రోడ్డు ప్రమాదాలను నివారించాలంటూ తెలంగాణ జాగృతి ప్రతినిధులు భిక్కనూరు సీఐ కోటేశ్వర్‌రావుకు ఆదివారం వినతిపత్రాన్ని అందజేశారు. రెండు రోజుల క్రితం అంతంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ టీచర్ శారద, ఆమె కుమారుడు శ్రీహిత్ మృతిచెందడానికి అతివేగమే కారణమన్నారు. పోలీసులు జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేసి అధికవేగాన్ని నివారించాలన్నారు. జాగృతి మండల కన్వీనర్ ఎస్.వెంకటేశ్, కోకన్వీనర్ జేపీ వెంకటేశ్, ప్రతినిధులు సాయిరాం, సాయితేజరెడ్డి, చిరదీప్‌లు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో సభ్యత్వం చేయించాలి

మాచారెడ్డి : మండలంలోని అన్నిగ్రామాల్లో సభ్యత్వ నమోదు చేయాలని రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి సూచించారు. ఆదివారం మాచారెడ్డి చౌరస్తాలో వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన రెడ్డి సంఘం ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో ప్రతి మండల కార్యవర్గ సభ్యుడు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు నాగార్తి చంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, ప్రతినిధులు లక్ష్మారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, వెంకటరెడ్డి ఉన్నారు.



సభ్యత్వం చేయిస్తున్న ప్రతినిధులు

నృసింహుడికి ప్రత్యేక పూజలు

మాచారెడ్డి : మండలంలోని సుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాహనపూజలు, పుట్టు వెంట్రుకలు, ఇతర శుభకార్యాలను నిర్వహించారు. మాచారెడ్డి మండలంలోని ఆయా గ్రామాల భక్తులతో పాటు కామారెడ్డి పరిసర ప్రాంత భక్తులు తరలివచ్చారు.

సంక్షిప్తంగా..

రేపు మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి రాక



మాట్లాడుతున్న టీఆర్ఎస్ నేతలు

భిక్కనూరు: మండలంలోని బస్వాపూర్, భిక్కనూరుకు మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ ఈనెల 29న వస్తున్నారని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల అమృత్‌రెడ్డి, జడ్పీటీసీ నందరమేశ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు, నర్సింహారెడ్డి తెలిపారు. ఆదివారం వారు భిక్కనూరులో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల ప్రారంభోత్సవం భిక్కనూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ నూతన భవన కార్యాలయాన్ని మంత్రులు, ప్రభుత్వవిప్ కలిసి ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర సమితి నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తప్పనిసరిగా రావాలన్నారు.

ఆస్పత్రిలో కోలుకుంటున్న తండ్రి, కూతురు



చికిత్స పొందుతున్న శ్రీనిధి

భిక్కనూరు: మండలంలోని అంతంపల్లి గ్రామ శివారులో ఈనెల 25న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ సురేష్, ఆయన కూతురు శ్రీనిధిలు హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో కోలుకుంటున్నారు. వైద్యులు ఆదివారం వీరిద్దరిని పరీక్షించి ప్రాణాపాయం తప్పిందని సూచించారు. ఈ రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శారద, కుమారుడు శ్రీహిత్ మృతిచెందిన విషయం విదితమే.

ఇంటర్వ్యూ



నాగేంద్రయ్య
జిల్లా వ్యవసాయాధికారి
అంశం : సర్వే వివరాల నమోదు

కామారెడ్డి క్రైం:

- జిల్లాలో రైతు సమగ్ర సర్వే వివరాలను నమోదు చేసే ప్రక్రియ ఎంత వరకు వచ్చింది?
- మొత్తం లక్ష 92 వేల మంది రైతులకు సంబంధించిన వివరాలను నమోదు చేయాల్సి ఉంది. ప్రస్తుతానికి లక్ష 10వేల మంది రైతుల వివరాలు నమోదు చేశాం.
- రైతు సమగ్ర సర్వే ఎప్పటివరకు పూర్తి చేస్తారు?
- ఈనెల 30 వరకు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అంతలోగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.
- వివరాల నమోదులో ఎవైనా సమస్యలు ఉన్నాయా?
- ఉన్నాయి. పట్టామార్పిడిలు జరిగి రెవెన్యూ రికార్డులకు నమోదు కానివి, ఖాతాదారులు మరణించినవి ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రెవెన్యూ రికార్డులకు రైతు సమగ్ర సర్వే వివరాలు సరితూగడం లేదు. అలాంటి వాటిని పక్కన పెడుతున్నాం.
- నకిలీ పాసుపుస్తకాలతో వివరాల నమోదు ప్రక్రియలో ఇబ్బందులు ఏమైనా కలుగుతున్నాయా?
- అలాంటివేమి లేదు. నకిలీ పాసుపుస్తకాలు రైతు సమగ్ర సర్వేలో మా శాఖాధికారుల దృష్టికి రాలేదు. నకిలీలు నమోదు కాలేదు.

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
   1) మన్నార్ సింధుశాఖ
   2) చిలకా సరస్సు
   3) గంగా-బ్రహ్మపుత్ర డెల్టా
   4) గోదావరి డెల్టా
2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
   2) నౌరా దీవులు – కచ్ తీరం
   3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
   4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం
3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
   3) పులికాట్ సరస్సు
   4) మన్నార్ సింధుశాఖ
4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
   ii) సాగర్ b) కథియవార్ తీరం
   iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
   iv) బైసాలా d) గంగాడెల్టా
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-c, ii-d, iii-a, iv-b
   3) i-b, ii-d, iii-a, iv-c
   4) i-c, ii-a, iii-d, iv-b
5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) గుజరాత్ 4) ఒడిశా
6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) మహారాష్ట్ర 4) కర్ణాటక
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
   2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
   3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
   4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి
8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
   1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
   3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి
9. కింది వాటిలో సరికానిది ఏది?
   1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
   2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
   3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
   4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి
10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
    1) గంగా 2) కృష్ణా
    3) సింధూ 4) బ్రహ్మపుత్ర
11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
    1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
    2) తమిళనాడుకు తూర్పు వైపు
    3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
    4) ముంబైకి దక్షిణం వైపు
12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
    1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
    3) కోకస్ జలమార్గం
    4) సెయింట్ జార్జెస్ జలమార్గం
13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
    1) అండమాన్ 2) నికోబార్
    3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ
14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
    1) ఎలిఫెంటా 2) నికోబార్
    3) రామేశ్వరం 4) సాల్సెట్టి
15. కింది వాటిలో సరైంది ఏది?
    1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
    2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
    3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
    4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్టీ
16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
    1) భారత్, పాకిస్తాన్
    2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, మయన్మార్
17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
    1) నర్మద 2) తపతి
    3) కృష్ణా 4) ఇంద్రావతి
18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదుల కు సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) పైకారా జలపాతం – కావేరి నది
    2) కుంతాల జలపాతం – కడెం నది
    3) డుడుమా జలపాతం – వంశధార నది
    4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది
19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
    1) మహానది 2) కావేరి
    3) కృష్ణా 4) నర్మద
20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
    జలపాతం నదులు
    i) జోగ్ a) సువర్ణరేఖ
    ii) యెన్నా b) కావేరి
    iii) శివసముద్రం c) కృష్ణా
    iv) హుంద్రు d) శరావతి
    1) i-d, ii-a, iii-b, iv-c
    2) i-d, ii-c, iii-b, iv-a
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-b, ii-a, iii-d, iv-c
21. హుంద్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మధ్యప్రదేశ్ 2) బిహార్
    3) జార్ఖండ్ 4) కర్ణాటక
22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
    1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
    2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
    3) జొరసొప్పా – కర్ణాటక
    4) చిత్రకూట్ – చత్తీస్‌గఢ్
23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
    3) కర్ణాటక 4) మహారాష్ట్ర
24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్
    2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
    4) కర్ణాటక
25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) మహారాష్ట్ర 4) కేరళ
26. కింది వాటిలో సరికానిది ఏది?
    1) మెరీనా బీచ్ – తమిళనాడు
    2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
    3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
    4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్
27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
    i) అర్జున a) కేరళ
    ii) చెరాయ్ b) గోవా
    iii) శంకరపూర్ c) గుజరాత్
    iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-d, ii-a, iii-b, iv-c
    3) i-c, ii-a, iii-d, iv-b
    4) i-b, ii-a, iii-d, iv-c
28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తమిళనాడు 2) గోవా
    3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక
29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
    1) మహారాష్ట్ర 2) గుజరాత్
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) అండమాన్ దీవులు
    2) నికోబార్ దీవులు
    3) లక్షదీవులు 4) మాల్దీవులు
31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
    1) గంగా డెల్టా 2) లక్షదీవులు
    3) అండమాన్ దీవులు
    4) ముంబైకి దక్షిణంగా
32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
    1) తమిళనాడు 2) కేరళ
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
    1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
    3) కమోటా దీవి 4) కచ్చల్ దీవులు
34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
    3) మలబార్ తీరం
    4) కోరమాండల్ తీరం
35. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కెనరాతీరం – కర్ణాటక
    2) మలబార్ తీరం – కేరళ
    3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
    4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్
36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) గోవా 4) తమిళనాడు
37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) తమిళనాడు 4) పుదుచ్చేరి
38. కింది వాటిలో సరైన జత ఏది?
    1) కళింగ తీరం – ఒడిశా
    2) కోరమాండల్ తీరం – తమిళనాడు
    3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
    1) 8 2) 9 3) 10 4) 11
41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
    3) మహారాష్ట్ర 4) గుజరాత్
42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) గోవా 4) పశ్చిమ బెంగాల్
43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ
44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) ఒడిశా 2) తమిళనాడు
    3) కేరళ 4) గోవా
45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
    3) జైపూర్ 4) అజ్మీర్
46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
    1) సాంబర్ 2) దాల్
    3) లూనార్ 4) ఊలార్
47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
    1) సాంబార్ 2) చిలకా
    3) పులికాట్ 4) పుష్కర్
48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
    1) రాస్ 2) సుహేళి
    3) పిట్టీ 4) మినికాయ్
49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
    1) భారత్, మయన్మార్
    2) భారత్, మాల్దీవులు
    3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, శ్రీలంక
50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
    1) 12 నాటికల్ మైళ్లు
    2) 120 నాటికల్ మైళ్లు
    3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.
51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మాలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
    1) ఉత్తర అండమాన్ దీవులు
    2) లిటిల్ అండమాన్ దీవులు
    3) గ్రేట్ నికోబార్ దీవులు
    4) లక్షదీవులు
52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
    1) ఉత్తర అండమాన్
    2) మధ్య అండమాన్
    3) దక్షిణ అండమాన్
    4) కార్ నికోబార్
53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
    1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
    3) దక్షిణ అండమాన్
    4) మధ్య అండమాన్
54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
    3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	



What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.
a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$

8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$


IBPS RRB Special
Quantitative Aptitude

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ?
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345+?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) − 290
= 738 − 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⟹ 141
∴100% ⟹141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) − (30% of 190 + 40% of 280) = (210 + 140) − (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x - 1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
∴ $x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \le y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ ——— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 − (ii) × 3 gives
$24x - 44y = 528$
$\underline{24x + 27y = 102}$
$-71y = 426$ ∴ $y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = $ Rs. 820
Ans: b

13. Required % =
$= \frac{(25 + 10) - (13 + 10)}{(25 + 10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. $\text{Req.}\% = \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. 8.6 × 4.5 × 30.2 = 1168.74
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ? Or, ? = 24067 − 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7 + 8 + 2 + 4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్–కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్–రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్–రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్–రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్–రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి


కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



అంధ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం



ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి): చూపులేని దివ్యాంగులకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని విజ్యావల్లీ ఛాలెంజ్‌డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి ఆరోగ్య రాజ్, సంయుక్త కార్యదర్శి సి.రాజేందర్ అన్నారు. ఆదివారం కామారెడ్డి సాందీపని జూనియర్ కళాశాలలో విజ్యావల్లీ ఛాలెంజ్‌డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. నిజామాబాద్ జిల్లా నుంచి కామారెడ్డి జిల్లా వేరు పడినందిన కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర బాధ్యులు పేర్కొన్నారు. అంధులైన ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుభూతితో పరిశీలించాలన్నారు. కామారెడ్డి జిల్లాకు చెందిన 21మంది అంధ దివ్యాంగులు సమావేశానికి హాజరయ్యారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా పి.శివాగౌడ్, కార్యదర్శిగా ఎం.రవీందర్, ఉపాధ్యక్షుడిగా గౌతమ్, సంయుక్త కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా గోపాల్, కార్యవర్గ సభ్యులుగా జి.లక్ష్మణ్, సునీత, సుజాత ఎన్నికయ్యారు.

కామారెడ్డిలో 'మానవత్వపు గోడ'



ఏరియా ఆస్పత్రి వద్ద ఏర్పాటుచేసిన గోడ

కామారెడ్డి అర్బన్ (కామారెడ్డి): కామారెడ్డి ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి వద్ద రోడ్డు పై నిర్మించిన సులభ్ కాంప్లెక్స్ గోడకు మున్సిపల్ అధికారులు 'మానవత్వపు గోడ'గా రాయడంతో అక్కడ తమకు పనికిరాని వస్తువులను వదులుతున్నారు. పనికివచ్చే వస్తువులను తీసుకుపోవాలని మరో వైపు రాశారు. గత రెండు నెలల క్రితం జేసీ మానవత్వపు గోడ మాదిరిగానే కామారెడ్డి గోదాం రోడ్‌లో ప్రారంభించారు. తమకు పనిరాని వస్తువులను వదిలి పనికివచ్చే తీసుకుపోవాలని పేదలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని, ఇంట్లో చెత్తకూడా తగ్గించుకోవచ్చని ఆయన సూచించారు. అదేబాటలో కామారెడ్డి మున్సిపల్ అధికారులు స్టేషన్‌రోడ్‌లోని ఆస్పత్రి వద్ద గోడకు 'మానవత్వపు గోడ'గా పెయింటింగ్ వేయించారు. పాత పుస్తకాలు, చెప్పులు, అంగీలు, ప్యాంట్లు వదలివెళ్లవచ్చని పేర్కొన్నారు. పలువురు పాతబట్టలను వదిలారు. చెప్పులు, పుస్తకాలు, ఇతర వస్తువులు కూడా వదిలితే పేదలు, అవసరమైన వారికి ఉపయోగంగా ఉంటుందని అంటున్నారు.

మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



బాన్సువాడలో ప్రసంగిస్తున్న మంత్రి

బాన్సువాడ టౌన్(బాన్సువాడ) : మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పాత బాన్సువాడ సంగమేశ్వర కాలనీలో ఉన్న మజీద్ వద్ద ఆయన మైనార్టీలనుద్దేశించి ప్రసంగించారు. సంగమేశ్వర కాలనీలో ఉన్న మజీద్ వద్ద ప్రహరీ, కమ్యూనిటీ భవనానికి రూ.13 లక్షలు మంజూరు చేశానని, కమిటీ సభ్యులపై తీర్మానం చేసుకుని పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. రంజాన్, బక్రీద్ పండగల రోజున ముస్లింలు ప్రార్థన చేసే ఈద్గా ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేశానని, అట్టి పనులు పూర్తయ్యాయని ఆయన అన్నారు. మంత్రి వెంట నాయకులు ఏఎంసీ చైర్మన్ నార్ల సురేష్, కొయ్యగుట్ట శ్రీధర్, ఎజాస్, గంగాధర్, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, ముఖీద్ తదితరులు ఉన్నారు.

వైద్య విధాన పరిషత్‌లోకి సీహెచ్‌సీలు

- అందుబాటులోకి ఆధునిక వైద్యం
- జిల్లాలో నాలుగు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు
- వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం ల్యాబ్‌ల ఏర్పాటు
- ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు



దోమకొండలోని ప్రభుత్వ క్లస్టర్ ఆస్పత్రి

దోమకొండ(కామారెడ్డి):

మాతాశిశు సంరక్షణకు పరిమితమైన కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు మహర్దశ పట్టనుంది. రాష్ట్రవ్యాప్తంగా సీహెచ్‌సీలను వైద్య విధాన పరిషత్‌లో విలీనం చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. దీంతో మారుమూల గ్రామాలకు ఆధునిక వైద్యం అందుబాటులోకి రానుంది. వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయంతో జిల్లాలోని నాలుగు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల స్థాయి పెరుగనుంది. దీంతో వేర్వేరు విభాగాల్లో ఇక్కడ వైద్యుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. రోగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించి ల్యాబ్‌లు కూడా ఏర్పాటు చేయనున్నారు.

స్థాయి పెరగనున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు

జిల్లాలో నాలుగు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. దోమకొండతో పాటు బాన్సువాడ, ఎల్లారెడ్డి, గాంధారిల్లో క్లస్టర్ ఆస్పత్రులు ఉండగా వాటిని వైద్య విధాన పరిషత్‌లోకి తీసుకురానున్నారు. జిల్లాలో మొత్తం 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా, 169 సబ్‌సెంటర్లు ఉన్నాయి. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు తప్ప అత్యవసర శస్త్రచికిత్స అందించే సౌకర్యం లేదు. దీంతో ఎమర్జెన్సీ సమయంలో కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి లేదా హైద్రాబాద్‌కు తరలిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు ఈ సమయంలో దోచుకుంటున్నారు. ఈ విషయాన్ని అధ్యయనం చేసిన ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఉన్న కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లను వైద్య విధాన పరిషత్‌లో కలపాలని నిర్ణయించింది.

మెరుగుపడనున్న సౌకర్యాలు..

కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లను వైద్య ఆరోగ్యశాఖ నుంచి వైద్య విధాన పరిషత్ పరిధిలోకి చేరుస్తుండటంతో ఆరోగ్య సేవలు మరింతగా పేదవారికి అందనున్నాయి. క్లస్టర్ ఆస్పత్రుల స్థాయిని కూడా పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. 30 పడకల ఆస్పత్రులను 50 పడకలుగా మార్చడానికి నిర్ణయించారు. గైనకాలజిస్టు, చిన్నపిల్లల స్పెషలిస్టు, మత్తు డాక్టర్‌తో పాటు, వివిధరోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడానికి ఆయా విభాగాల్లో నిష్ణాతులైన సిబ్బందిని కూడా నియమిస్తారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పుల సంఖ్యను పెంచేందుకు తీసుకుంటున్న చర్యల ఫలితంగా సర్కారు వైద్యంపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుంది. కాన్పులు చేయించుకుంటున్న గర్భవతులకు నగదుతో పాటు కేసీఆర్ కిట్లు కూడా అందిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయంతో జిల్లాలోని ప్రజలకు వైద్య పరంగా మరింత మేలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం



కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో చేర్చడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. వైద్యవిధాన పరిషత్‌లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను విలీనం చేయడం వల్ల ఆధునిక వైద్యం ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. దానికి తగ్గట్లుగా వైద్య సిబ్బందిని కూడా పెంచుతారు. దీంతో అత్యవసర వేళల్లో శస్త్ర చికిత్సలు వారికి దగ్గరలో అందే అవకాశం కలుగుతుంది.

– మధుశ్రీ, జిల్లా వైద్యాధికారి

హాస్టళ్లపై నిర్లక్ష్యం వద్దు

- తనిఖీ చేసిన కలెక్టర్
- పోలీస్‌శాఖ, ఎలక్ట్రానిక్ మీడియా క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన కలెక్టర్



బాలికల హాస్టల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్



క్రీడాకారులతో కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి):

విద్యార్థులు ఆరు అంశాలపై దృష్టి పెట్టి విద్యనభ్యసించాలని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని గిరిజన వసతి గృహాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆరు అంశాలపై విద్యార్థులకు ప్రశ్నలు సంధించా రు. ఇంటి సమస్య, సమాజంలో ఎదుర్కొంటున్న సమస్య, హాస్టల్‌లో ఎదుర్కొన్న సమస్య, రోజుకు ఎన్నిసార్లు కో పం వస్తుంది, చదవడంలో సమస్య, జీవితంలో ఎదగాల్సిన లక్ష్యం గురించి విడివిడిగా వివరించి చెప్పారు. వాటికి పరిష్కార మార్గాలను కూడా కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. వసతి గృహాధికారి పవన్‌కు పొరపాట్లు జరగవద్దని ఆదేశించారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి గంగాధర్, కళాశాల వసతి గృహం అధికారిణి స్వప్న ఉన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

కామారెడ్డి క్రైం: పనిఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలతో మానసికోల్లాసం పొందవచ్చని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఆదివారం పోలీసుశాఖ, టీఈఎంజేయూ ఎలక్ట్రానిక్ మీడియా మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతు నిత్యం బిజీగా ఉండే పోలీసుశాఖ, మీడియా సభ్యులు క్రికెట్ మ్యాచ్ ఆడటం బాగుందన్నారు. క్రీడల ద్వారా ఒత్తిడిని అధిగమించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇరుజట్ల మధ్యలో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో నిర్ణీత 14 ఓవర్లలో మొదటగా బ్యాటింగ్ చేసిన ఎలక్ట్రానిక్ మీడియా జట్టు 82 పరుగులు సాధించింది. ఎలక్ట్రానిక్ మీడియా జట్టు నిర్దేశించిన 83 పరుగుల టార్గెట్‌ను కేవలం 11 ఓవర్లలో పోలీస్ శాఖ జట్టు పూర్తిచేసి విజేతగా నిలిచారు. పోలీసు జట్టు కెప్టెన్‌గా పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్‌గా, మీడియా జట్టు కెప్టెన్‌గా జీఎల్ రాజు వ్యవహరించారు. అనంతరం కలెక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రధానం చేపట్టారు. 30 పరుగులు చేసిన ఎస్సై నర్సింలుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.

పర్యాటకుల సందడి

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్టుపై ఆదివారం పర్యాటకులు సందడి చేశారు. సెలవుదినం కావడం, ప్రాజెక్టు జలకళ సంతరించుకోవడంతో పర్యాటకులు పెద్ద సం ఖ్యలో తరలివచ్చారు. ప్రాజెక్టు అందాలను తిలకిస్తూ బోటులో షికారు చేస్తూ ఉల్లాసంగా గడిపారు. జిల్లాలోని ఆయా ప్రాంతాలతో పాటు జగిత్యాల్, కరీంనగర్, నిర్మల్ జిల్లాలకు చెందిన పర్యాటకులు తరలివచ్చారు.

పెరిగిన ఇన్‌ఫ్లో

ఎగువ ప్రాంతాల ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో ఆదివారం పెరిగింది. వరద ఉధృతి పెరగడంతో ప్రాజెక్ట్‌లోకి ఆదివారం 26 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా ప్రాజెక్ట్‌నీటి మట్టం వేగంగా పెరుగుతోంది. ఒక్క రోజు వ్యవధిలో 0.60 అడుగుల నీటి మట్టం పెరిగింది. ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువ ద్వారా 50 క్యూసెక్కుల నీరు పోతుంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091(90 టీఎంసీలు) అడుగులు కాగా సోమవారం సాయంత్రానికి 1069.50(27.97 టీఎంసీలు) అడుగుల నీరు నిల్వ ఉందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.



బోటులో షికారు చేస్తున్న పర్యాటకులు

హలో సాక్షి..
బాన్సువాడ టౌన్ : 94402 11363,
బాన్సువాడ : 99519 07862,
బీర్కూర్ : 97053 46569

సాక్షి కామారెడ్డి
సోమవారం | ఆగస్టు | 28 | 2017





బాన్సువాడ టౌన్: మండలంలోని కోనాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల వెంకటేశ్వర తండాకు విద్యుత్ సౌకర్యం లేక తండా వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తే ట్రాన్స్‌కో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏడాది గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862 9705346578

రోడ్డు పనులకు సహకరించాలి

బాన్సువాడ: పట్టణంలో చేపట్టిన రోడ్డు వెడల్పు పనుల్లో అందరూ సహకరించాలని జిల్లా రోడ్డు, భవనాల శాఖ అధికారి అంజయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన పట్టణంలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను, మరమ్మతు పనులను పరిశీలించారు. విలేకరులతో మాట్లాడుతూ సెంటర్ పాయింట్ నుంచి ఇరు పక్కల 50 ఫీట్లతో రోడ్డును వెడల్పు చేస్తున్నామని, 50 ఫీట్ల లోపు భవనాలు గల వాటిని తొలగించాల్సిందేనని స్పష్టం చేశారు. 6 ఫీట్ల డ్రై నేజీ, మిషన్ భగీరథ పైప్‌లైన్ల కోసం మరో 3 ఫీట్లు కేటాయిస్తామని తెలిపారు. అనంతరం ఐలాండ్‌కు ఇరుపక్కల 33 ఫీట్ల సిసి రోడ్డును వేస్తామని స్పష్టం చేశారు. దీంతో 66 ఫీట్ల విశాలమైన రోడ్డు అవుతుందని, దీని కోసం రూ.6.9కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. డ్రై నేజీపై ఎలాంటి అక్రమ నిర్మాణాలు నిర్మించరాదని, నిర్మిస్తే మళ్ళీ వాటిని కూల్చేస్తామని తెలిపారు. అలాగే సోమేశ్వర్–పాతంగల్ మధ్య రూ.40కోట్లతో పనులు సాగుతున్నాయని, ఎల్లారెడ్డి పట్టణంలో రూ.6 కోట్లతో సిసి రోడ్డు, బోర్లం–దుర్కి మధ్య రూ.8 కోట్లతో, పోచారం–దేశాయిపేట మధ్య రూ.5 కోట్లతో పనులు సాగుతున్నాయని తెలిపారు.రోడ్డును విస్తరిస్తే, జాతీయ రహదారి పట్టణం మీదుగా వెళ్లే అవకాశాలుంటాయని, లేని పక్షంలో బైపాస్ రోడ్డు వేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఎజాస్, డాక్టర్ గంగాధర్,కొర్ల పోతురెడ్డి, ముఖీద్ పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న అధికారులు

తెలంగాణలోనూ అధికారం చేపడతాం

బీర్కూర్: ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాల సారథ్యంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణాలోనూ అధికారం చేపడతామని ఆపార్టీ జిల్లా నాయకులు పైడిమల్ లక్ష్మీనారాయణ, దొరబాబులు పేర్కొన్నారు. ఆదివారం వారు బీర్కూర్‌లో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో నిరుపేదలకు ఎంతగానో మేలు చేకూరుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్‌బీమా పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు బీజేపీ బీర్కూర్ మండల దళితమోర్చా అధ్యక్షులుగా రాము, గిరిజన మోర్చా అధ్యక్షులుగా తారాచంద్‌లను ఎన్నుకుని వారికి నియామక పత్రాలు అందించారు. బీజేపీ పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టపర్చడానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. బీజేపీ బీర్కూర్ మండల అధ్యక్షులు సందీప్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి, నాయకులు గంగన్న, నవీన్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందిస్తున్న నాయకులు

1న సామూహిక సెలవు



బాన్సువాడ టౌన్: పాత పెన్షన్ విధానం సాధించేందుకు వచ్చే నెల 1న సీపీఎస్ ఉపాధ్యాయుల సాముహిక సెలవు పెట్టనున్నట్లు తపస్ మండల అధ్యక్షులు బాల్‌రాజ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని అన్నారు. తపస్ ఉపాధ్యాయులు భూనేకర్ సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

54 మందికి కంటి పరీక్షలు

బాన్సువాడ టౌన్: లయన్స్ క్లబ్ భవనంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బాన్సువాడ ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శిలు భూపతిరావు, మోహిన్ తెలిపారు. 54 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించామని వారిలో 13 మందికి ఆపరేషన్ నిమిత్తం బోధన్ కంటి ఆస్పత్రికి తరలించామని వారు పేర్కొన్నారు.

'నిబంధనలు పాటించాల్సిందే'



డీఎస్పీని కలిసిన ఎంఐఎం నాయకులు

బాన్సువాడ: వారాంతపు సంతల్లో పశువుల క్రయ విక్రయాలపై జంతు సంరక్షణ చట్టం ప్రకారం నియమ నిబంధనలను పాటించాల్సిందేనని డిఎస్పీ నర్సింహారావు స్పష్టం చేశారు. ఆదివారం ఎంఐఎం పార్టీ నాయకులు డిఎస్పీని కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. డీఎస్పీ మాట్లాడుతూ పశువులను వ్యవసాయ పనులకు మాత్రమే వినియోగించాలని, వయసుపైబడ్డ ఎడ్లను మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేయాలని, దీని కోసం పశువైద్యాధికారి దవీకరణ తప్పని సరి అని పేర్కొన్నారు. ఓవర్‌లోడ్ వాహనాలను అనుమతించమని అన్నారు. బక్రీద్ కోసం అన్ని రకాల బందోబస్తు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు నిజాముద్దీన్, ఇసాఖ్ ఖాన్, సయ్యద్ రైస్, మోసిన్, రఖీబ్, గౌస్‌లు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

దేశాయిపేట్‌లో అన్నదానం



బాన్సువాడ టౌన్: దేశాయిపేట్ హిందు సేన యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద యువకులు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుడి వద్ద ఉదయం పూజలు, మధ్యాహ్న అన్నదానం, రాత్రి మహిళలు కోలాటం ఆడారు.

లోకల్ వాయిస్

డ్రెయినేజీలను నిర్మించాలి



బాన్సువాడ టౌన్: పట్టణంలోని శాంతినగర్ కాలనీ, గూడెంగల్లీ, సంగమేశ్వర కాలనీల్లో మురికి నీరు ఇళ్లలోకి వస్తోంది. డ్రెయినేజీలను నిర్మించాలి. చాలా సార్లు గ్రామ పంచాయతీలో పిర్యాదు చేసినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీలను నిర్మించాలి.

– పోల్కం రాజు, బాన్సువాడ



మన జుక్కల్
సాక్షి
కామారెడ్డి
సోమవారం | ఆగస్టు | 28 | 2017

హలో సాక్షి..
నిజాంసాగర్ : 97053 46578,
జుక్కల్ : 94924 77702,
బిచ్కుంద : 97053 46574
మద్నూర్ : 97053 46572,
పిట్లం : 9912740786

వెండితెర



బాన్సువాడ

ఫిదా :
మహేశ్వరి (బాన్సువాడ)
జయ జానకి నాయక: వెంకటేశ్వర 11.15, 2.15, 6.15, 9.15

జుక్కల్

ఫిదా : పరమేశ్వరి (బిచ్కుంద),
ఫిదా : వెంకటేశ్వర(పిట్లం) 11.15, 2.15, 6.15, 9.15

ఇంత నిర్లక్షమా?

మద్నూర్: మండల కేంద్రంలోని మద్నూర్–జుక్కల్ రహదారిపై పెద్ద గుంత ఏర్పడినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ రోడ్డు గుండా రద్దీ ఎక్కువగా ఉంటుంది. నిత్యం స్కూల్ బస్సులు కూడా తిరుగుతాయి. ఎన్నో నెలల క్రితం ఈ గుంత ఏర్పడినా ఇప్పటి వరకు పట్టించుకున్న నాథుడే లేదు. రోడ్డుపై ఒకే చోట రెండు భారీ గుంతలు ఏర్పడి భయంకరంగా మారాయని ప్రజలు ఆవదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.



జుక్కల్ దారిలో ఏర్పడిన భారీ గుంత

వీధి కుక్కల స్వైర్వవిహారం

నిజాంసాగర్: వీధికుక్కలు స్వైర విహారం రోజు రోజుకు పెరుగుతోంది. చిన్నారులు, లేగదూడలు, పశువులపై విచక్షణ రహితంగా దాడులు చేస్తూ, తీవ్రంగా గాయప రుస్తున్నాయి. ఇరవై రోజుల కిందట మండల కేంద్రంతో పాటు అచ్చంపేట గ్రామాల్లో స్వైర విహారం చేశాయి. అది మరవకముందే మండలంలోని పలుగ్రామంలో ఆదివారం పిచ్చికుక్కలు స్వైరవిహారం చేసి చిన్నారులపై, లేగదూడలపై దాడులకు దిగి గాయపర్చాయి. నిజాంసాగర్ మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో సుమారు పదివేలకు పైగా కుక్కలు సంచరిస్తున్నాయి. పంటపొలాల రక్షణ కోసం కొందరు కుక్కలను సంరక్షిస్తుండంగా, మరికొన్ని కక్కుల వాటితో పాటు జీవనం సాగిస్తున్నాయి. కుక్కలను హత మర్చాలని స్థానికులు కోరుతున్నారు.

నిజాంసాగర్: వీధికుక్కలు స్వైర విహారం రోజు రోజుకు పెరుగుతోంది. చిన్నారులు, లేగదూడలు, పశువులపై విచక్షణ రహితంగా దాడులు చేస్తూ, తీవ్రంగా గాయప రుస్తున్నాయి. ఇరవై రోజుల కిందట మండల కేంద్రంతో పాటు అచ్చంపేట గ్రామాల్లో స్వైర విహారం చేశాయి. అది మరవకముందే మండలంలోని పలుగ్రామంలో ఆదివారం పిచికుక్కలు స్వైరవిహారం చేసి చిన్నారులపై, లేగదూడలపై దాడులకు దిగి గాయపర్చాయి. నిజాంసాగర్ మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో సుమారు పదివేలకు పైగా కుక్కలు సంచరిస్తున్నాయి. పంటపొలాల రక్షణ కోసం కొందరు కుక్కలను సంరక్షిస్తుండంగా, మరికొన్ని కక్కుల వాటితో పాటు జీవనం సాగిస్తున్నాయి. కుక్కలను హతమర్చాలని స్థానికులు కోరుతున్నారు.



నర్వ గ్రామంలో సంచరిస్తున్న కుక్కలు



గాయపడిన చిన్నారి

Zone Guide

నేడు ప్రజావాణి

బీర్కూర్: బీర్కూర్, నస్రుల్లాబాద్ మండల కేంద్రంల్లోని తహసీల్ కార్యాలయాల్లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహశిల్దార్ కిష్ట్యానాయక్, సంజీవ్‌రావులు పేర్కొన్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మండలంలోని వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.

నేడు సమీక్షా సమావేశం

బీర్కూర్: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భరత్‌కుమార్ తెలిపారు. పంచాయతీ పనుల వసూలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, పారిశుధ్య పనులు, ఇతర అంశాలపై సమీక్షిస్తామన్నారు. కార్యదర్శులు సకాలంలో హాజరు కావాలన్నారు.

రేపు కంటి వైద్య శిబిరం

బీర్కూర్: స్థానిక లయన్స్‌క్లబ్ భవనంలో మంగళవారం ఉచిత కంటిపరీక్షల శిబిరం నిర్వహించనున్నారు. బోధన్ లయన్స్‌క్లబ్ సౌజన్యంతో పరిమిత ఫీజు తీసుకుని పరీక్షిస్తారన్నారు. ఒకవేళ మోతీబిందు ఉన్నట్లు నిర్ధారించబడితే ఉచిత ఆపరేషన్‌కోసం బోధన్ లయన్స్ ఆస్పత్రికి తరళిస్తారు.

రేపు టీఆర్ఎస్ సమావేశం

బిచ్కుంద: టీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం మంగళవారం పిట్లంలో నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు వెంకట్‌రావు దేశాయి తెలిపారు. ఎమ్మెల్యే హన్మంత్ సింధే అధ్యక్షతన సమావేశం జరుగుతుందని నాయకులు, కార్యకర్తలు, టీఆర్ఎస్ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరుకావాలని కోరారు.

రేపు ప్రభుత్వ భవనాల ప్రారంభం

పిట్లం: మండల కేంద్రంని గ్రామపంచాయతీ భవనం, సహకార సంఘం గిడ్డంగి, పశువైద్య భవనం, జుక్కల్ ఎంమ్మెల్యే హన్మంత్‌సింధే చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించనున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ తెలిపారు. మండల కేంద్రంలో ఒకే ప్రాంతంలో మూడు భవనాలు నిరిమ్రంచడం జరిగిందని అన్నారు.

నిండుతున్న చెరువులు



పారుతున్న మిర్జాపూర్ చెరువు అలుగు

బీర్కూర్: మొన్నటి వరకు బోసిబోయిన చెరువులు–కుంటలు, వాగులు– వంకలు గత కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలతో పరవళ్ళు తొక్కుతున్నాయి. కురుస్తున్న వర్షాలు ప్రస్తుత ఖరీఫ్‌తోపాటు రానున్న రబీకి ధీమానిచ్చాయి. కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటితో చెరువులు నిండి నీళ్ళు చెరువుల అలుగుల పైనుంచి పొర్లుతున్నాయి.

ఆలయంలో అన్నదానం



మద్నూర్: మండల కేంద్రానికి సమీపంలోని సోమలింగాల గుట్టపై గల శివాలయంలో ఆదివారం గ్రామస్తుల ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రావణ మాసం ముగిసిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని నిర్వహకులు తెలిపారు.

పూజలందుకుంటున్న వినాయకుడు



నిజాంసాగర్‌లో కొలువుదీరిన వినాయకుడు



కుంకుమార్చన పూజల్లో పాల్గొన్న మహిళలు

నిజాంసాగర్: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని వినాయకుడు పూజలందుకుంటున్నాడు. గణేశ్ మండ పాల వద్ద సెట్టింగులు ఏర్పాటు చేశారు. మండపాలను పోటాపోటీగా అలంకరించారు.

మద్నూర్‌లో..

మద్నూర్: మండలంలోని గణేష్ మండలాల నిర్వహకులు గణేష్ మండపాలకు అందంగా డెకోరేషన్ చేస్తున్నారు. మండల కేంద్రంలోని శ్రీ కూమార్ గణేష్ వద్ద భారీ సెట్‌ను వేశారు. పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పిట్లంలో..

పిట్లం: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన గణపతి వద్ద ఆదివారం మహిళలు మహాగణపతికి సాముహిక కుంకుమార్చన పూజలు వైభవంగా నిర్వహించారు. అధ్యక్షుడు ఉడుగుల లక్ష్మణ్ మాట్లాడారు. గంగమల్లేశం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



వెంకటేశ్వర్‌రెడ్డి
వ్యవసాయాధికారి
అంశం : ఎరువుల ధరలు



బాన్సువాడ టౌన్:

- ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
- పర్టిలైజర్స్ దుకాణాల్లో గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్(జీఎస్టీ) కలుపుకుని ఎరువులు, పురుగుల మందులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన ధరలకే విక్రయించాలి. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు.
- ఫర్టిలైజర్స్ దుకాణాల్లో రైతులకు బిల్లులు ఇవ్వడం లేదు. మీదృష్టికి వచ్చిందా?
- ఇకపై ఎరువులు, పురుగుల మందులు కొన్న ప్రతి రైతుకు బిల్లులు ఇచ్చేలా చూస్తాం.
- రైతులకు సబ్సిడీపై ఏఏ పరికరాలు ఇస్తున్నారు?
- రైతులకు సబ్సిడీపై తాటిపత్రీలు, కల్టివేటర్లు, పిచికారీ యంత్రాలు ఇస్తున్నాం.
- రైతులకు మీరిచ్చే సలహాలు, సూచనలు?
- రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. భూసార పరీక్షలు చేయించుకుని ఏ భూమికి ఏఏ మందులు, ఎంత మోతాదులో వాడాలో తెలుపుతాం. రైతులు ఏ సమస్య ఉన్న నేరుగా వచ్చి తనను కలవాలి.

హలో సాక్షి..
నాగిరెడ్డిపేట : 97053 46576,
ఎల్లారెడ్డి : 94402 87664,
తాడ్వాయి : 97054 44067,
గాంధారి : 94416 32758,
సదాశివనగర్ : 97053 46556,
లింగంపేట : 94416 31688
ఎల్లారెడ్డిరూరల్: 9441202643
రామారెడ్డి : 9493310996

సాక్షి కామారెడ్డి
సోమవారం | ఆగస్టు | 28 | 2017

మన ఎల్లారెడ్డి





సదాశివనగర్: మండల కేంద్రంలోని బ్రిడ్జి కింద వర్షపు నీరు పేరుకు పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తప్పని పరిస్థితుల్లో బురద నీటిలో నుంచి నడిచి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. సంబంధిత అధికారులు శ్రద్ధ వహించి బురద నీటిని తొలగించాల్సిన అవసరం ఉంది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

నిమజ్జన ఏర్పాట్లపై నిర్లక్ష్యం



బురద మయంగా మారిన ధర్మారావ్‌పేట్ పెద్ద చెరువు కట్ట



వినాయక నిమజ్జనం చేసే ఎల్లారెడ్డి పెద్ద చెరువు



లింగంపేటలో అధ్వానంగా ఉన్న రోడ్డు

నాగిరెడ్డిపేట : నియోజకవర్గంలోని పలు మండలాల్లో గణేష్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లు ఇంకా ప్రారంభం కాలేదు. నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి ప్రతియేడులాగే ఈ యేడు కూడ పెద్ద చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. ప్రస్తుతం చెరువు వద్ద ఏర్పాట్లు చేయలేదు. నాగిరెడ్డిపేట మండలకేంద్రంలోనూ గణేష్ విగ్రహాలను సమీప జగ్గని చెరువులో నిమజ్జనం చేస్తారు. ఇప్పటివరకు ఏర్పాట్లు ప్రారంభం కాలేదు. సదాశివనగర్ మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో గణేశ్ నిమజ్జనాలకు ఇప్పటికి అధికారులు ఏర్పాట్లు చేయలేదు. ప్రతీసారి అడ్లూర్‌ఎల్లారెడ్డి పెద్ద చెరువు వద్ద భారీ ఎత్తున లైటింగ్, రోడ్డు నిర్మాణం వంటి పనులు చేపడుతారు. ఏ గ్రామంలో కూడా ఇలాంటి వాతావరణం కనిపించదు. గణేశ్ శోభాయాత్ర ఆలస్యం అయితే చీకట్లో కూడా చెరువుల వద్ద గణేశ్ విగ్రహాలను వదులుతారు. లింగంపేట మండలంలో గణేష్ నిమజ్జనానికి సౌకర్యాలలేమితో మండపాలకు చెందిన యూత్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రంలో నిమజ్జనానికి వెళ్లే రోడ్లు సక్రమంగా లేకపోవడంతో శోభయాత్రకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిమజ్జనం చేసే పెద్దవాగు వద్ద విద్యుత్ దీపాలు లేక ఏటా అవస్థలు పడతున్నామన్నారు. తాడ్వాయి మండలంలోని చెరువుల వద్ద వసతులు సరిగా లేవు. తాడ్వాయి మండల కేంద్రంలోని ఊరచెరువు వద్ద రోడ్డు సరిగ్గా లేక యేటా ఇబ్బందులకు గురవుతారు. తాడ్వాయితో పాటు క్రిష్ణాజివాడి, దేవాయిపల్లి, చందాపూర్ తదితర గ్రామాలలో గల చెరువుల వద్ద రోడ్డు సౌకర్యాలు లేవు. గణేష్ నిమజ్జనంరోజు లైట్లను ఏర్పాటు చేయరు. నిమజ్జనం చేసే రోజు యువకులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారు. గాంధారి మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తహసీల్దార్ ఎస్వీ లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే వాగు వంతెన వద్ద వీధి లైట్లతో పాటు అవసరమయితే క్రేన్ ఏర్పాటు చేస్తామన్నారు. శోభాయాత్రకు ఆటంకాలు లేకుండా గుంతలు పూడ్చాలని సర్పంచ్‌లకు సూచించామన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా జరుగడం కోసం స్థానిక వీఆర్వోలతో పాటు సిబ్బందిని నియమించామని తహసీల్దార్ అన్నారు. రామారెడ్డిలో సుమారు వందకు పైగా విగ్రహాలను ప్రతిష్టించారు. గ్రామంలోని శోభ యాత్ర జరిగే ప్రధాన విధులు ఇరుకుగా ఉండడం సమస్యగా ఉంది. పటేల్ చెరువు వద్ద గుంతల రోడ్డు, లైటింగ్ సమస్య ఉంది.

ఇబ్బందుల మధ్య నిమజ్జనం




ప్రతి సంవత్సరం ఇబ్బందుల మధ్య గణేశ్ నవరాత్రులను పూర్తి చేయాల్సి వస్తోంది. నిమజ్జనం సమయంలో చెరువు వద్ద ఏర్పాట్లు చేయడం లేదు. రాత్రి పూట చికటిలోనే విగ్రహాలను చెరువు నీటిలో వదలాల్సి వస్తోంది. లైటింగ్ ఏర్పాటు చేసి, రోడ్డును చదును చేయాలి.

-సామల రమేశ్‌రెడ్డి, ధర్మారావ్‌పేట్

న్యూస్ బాక్స్

రోడ్డును బాగు చేయించాలి



తాడ్వాయి: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో అధ్వానంగా తయారైన రోడ్డును బాగుచేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఇటీవల ఈ రోడ్డుపై నాసిరకం మొరం వేయడంతో కొద్దిపాటి వర్షానికే బురదమయంగా మారిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరువ తీసుకొని నాణ్యమైన మొరం వేసి బాగుచేయాలని కోరుతున్నారు.

మండపం వద్ద హోమం

నాగిరెడ్డిపేట: మండలం తాండూర్‌లోని హనుమాన్ మందిరంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం మండపం నిర్వాహకులు రాయల్ యూత్ సభ్యులు వినాయక హోమం నిర్వహించారు. అనంతరం యూత్‌సభ్యులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. యూత్‌సభ్యులు పాల్గొన్నారు.



తాండూర్‌లో హోమం నిర్వహిస్తున్న యూత్‌సభ్యులు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

మరుగుదొడ్లపై అవగాహన



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ కిష్టయ్య

లింగంపేట: మండలంలోని ముంబోజిపేట గ్రామంలో ఆదివారం మరుగుదొడ్ల నిర్మాణం పనులపై గ్రామస్తులకు సర్పంచ్ గుర్రం కిష్టయ్య ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ఇంటింటికి తిరిగి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, వార్డు మెంబర్లు కాశీరాం, దశరథ్, కారోబార్ గోవిందరావు, వెంకటి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



సదాశివనగర్: మిషన్ కాకతీయ కింద ధర్మారావ్‌పేట్ చెరువులో పనులు చేపట్టిన గుత్తేదారుపై అధికారులు చర్యలు తీసుకోవాలి. చెరువు కట్ట బలోపేతం చేయకపోవడంతో కోతకు గురైంది. నాసిరకంగా పనులు చేయడం వల్లనే ఈ పరిస్థితి వచ్చింది. కట్టపై మనుషులు నడవలేని పరిస్థితి ఉంది. తూముల వద్ద మెట్లు నిర్మిస్తామని చెప్పారు. కానీ ఇప్పటికీ చేపట్టలేదు.

- గాండ్ల సంజీవులు, ధర్మారావ్‌పేట్

వెండితెర



ఎల్లారెడ్డి
లక్ష్మి టాకీస్:
నేనేరాజు నేనే మంత్రి
11.00, 2.00, 6.00, 9.00

స్తంభం వేశారు.. తీగలు మరిచారు..



గాంధారి: రైతులు తమ పంట పొలాల వద్ద బోరు బావుల వద్ద విద్యుత్తు సరఫరా కోసం స్తంభాలు అందుబాటులో లేనపుడు కర్రల సహాయంతో విద్యుత్తు తీగలు పొలాల వద్దకు తీసుకెళ్తారు. మండల పరిధిలోని పేట్ సంగెం శివారులో ఓ రైతు కర్రల సహాయంతో విద్యుత్తు తీగలు తీసుకెళ్లాడు. ట్రాన్స్‌కో సిబ్బంది కర్ర పక్కనే స్తంభాన్ని ఏర్పాటు చేశారు. విద్యుత్తు తీగలు మాత్రం దానికి అమర్చలేదు. అధికారులు స్పందించాలని రైతు కోరుతున్నాడు.

రెడ్డి సంఘం సభ్యత్వం



సదాశివనగర్: ధర్మారావ్‌పేట్‌లో ఆదివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో 142 కుటుంబాల నుంచి సభ్యత్వాన్ని స్వీకరించినట్లు రెడ్డి సంఘం మండల ఉపాధ్యక్షుడు సామల రవీందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం గ్రామాధ్యక్షుడు బడాల భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఒంటరి చిన్న రాజిరెడ్డి, కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి, కోషాధికారి మామిడి నాగరాజు, రెడ్డి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రధాన రోడ్డు గుంతలమయం

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి – బాన్సువాడ ప్రధాన రహదారితో పాటు, మెదక్ వెళ్లే మార్గంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో గుంతలలో నీరు నిలువ ఉండడం వల్ల ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలవని పరిస్థితి ఉంది. గుంతలలో పడి గాయాల పాలవుతున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గాంధారి: బస్టాండ్‌లో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని, మరుగుదొడ్ల మరమ్మతులు చేసి ప్రయాణికులకు వినియోగంలోకి తేవాలంటూ సర్పంచ్ సత్యం, బీజేపీ, కాంగ్రెస్, టీడీపీల మండల అధ్యక్షులు సాయిబాబా, సంగని బాలయ్య, తూర్పు రాజు కామారెడ్డి డిపో స్టేషన్ మేనేజరు వెంకటి గౌడ్‌ను నిలదీశారు. ఆదివారం ఆయన బస్టాండ్‌ను సందర్శించారు. ఆర్టీసీ ఆరవణలో కోకాలు, రేకుల షెడ్లు వేసుకుని వ్యాపారాలు చేసుకుంటూ యజమానులు ఆర్టీసీ అగ్రిమెంటు చేసిన దానికన్నా అధిక స్థలాన్ని ఆక్రమించి షెడ్లు నిర్మించారని, వారు అదనంగా అద్దె చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. ఈ విషయం సర్పంచ్, నాయకులకు తెలియడంతో అందరూ బస్టాండ్‌కు చేరుకుని మేనేజరును నిలదీశారు. గాంధారి బస్టాండ్ నుంచి నెలకు వేలల్లో అద్దె వసూలు చేస్తూ కనీస సౌకర్యాలు కల్పించడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు వ్యాపారులు అద్దెలు చెల్లించేది లేదని స్పష్టం చేశారు. వచ్చేనెల 6వతేదీ వరకు ఆర్ఎం వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని మేనేజరు హామీ ఇవ్వడంతో శాంతించారు. అప్పటి వరకు నోటీసులు వ్యాపారస్తులకు ఇవ్వరాదని సదరు నోటీసులను సర్పంచ్ వద్ద ఉంచారు.



కామారెడ్డి డిపో స్టేషన్ మాస్టర్ వెంకటి గౌడ్‌ను నిలదీస్తున్న సర్పంచ్ సత్యం, వివిధ పార్టీల నాయకులు

గోవధను అరికట్టాలి

నాగిరెడ్డిపేట: వచ్చే నెల 2న జరిగే బక్రీద్ పండుగలో భాగంగా చేపట్టబోయే గోవుల అక్రమ రవాణా, గోవధను వెంటనే అరికట్టాలని కొరుతూ బీజేపి నాయకులు ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రాన్ని సమర్పించారు. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి వాహనాన్ని తనిఖీచేయాలని వారు కోరారు. బీజేపి మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హన్మాండ్లు, శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రవిగౌడ్, మండలాధ్యక్షుడు శ్రీను, నాయకులు కృష్ణ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

భూమిపూజ

లింగంపేట: శెట్పల్లిసంగారెడ్డిలో రజక సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆదివారం ఎంపీపీ ఆసియామోహిద్ భూమి పూజ చేశారు. సర్పంచ్ బన్నిసక్రూ, ఎంపీటీసీ రామవ్వగోపాల్, ఉప సర్పంచ్ బిట్లసాయిలు తదితరులు పాల్గొన్నారు.



గంగమ్మకు మొక్కులు

నాగిరెడ్డిపేట : పోచారం ప్రాజెక్టు వద్ద గల గంగమ్మగుడిలో ఆదివారం ఆత్మకూర్ ఎంపీటీసీ సభ్యుడు మనోహర్‌రెడ్డి 101 కొబ్బరి కాయలు కొట్టి తన మొక్కు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ నాయకులు నారాగౌడ్, లక్ష్మికాంతం, సుధాకర్, వాసు రెడ్డి, మల్లేశం, మల్లారెడ్డి తదితరులున్నారు.



మొక్కలు నాటాలి

లింగంపేట: మండల కేంద్రానికి చెందిన మున్నూరు కాపు కులస్తులు ఆదివారం మండల కేంద్రంలోని సంఘ భవనం ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వారు కోరారు. సాయిరాం, బాలకిషన్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు టీడీపీ ఆధ్వర్యంలో రైతుల ధర్నా

నాగిరెడ్డిపేట: గతయేడు భారీవర్షాలతో నీటమునిగిన పంటలకు సంబంధించి పరిహారం చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో సోమవారం రైతులధర్నా నిర్వహించనున్నట్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఒడ్డేపల్లి సుభాష్‌రెడ్డి తెలిపారు. మండలకేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయనవెంట టీడీపీ మండలాధ్యక్షుడు ధనుంజయ, నాయకుడు పర్వతరావు ఉన్నారు.

నేడు రుద్రాభిషేకాలు

సదాశివనగర్: మండల కేంద్రంలోని శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రుద్రాభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి సంతోష్‌కృష్ణ శర్మ తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు.

గుంతను పూడ్చిన అధికారులు

లింగంపేట: భవానిపేట, ముంబోజిపేట గ్రామాల మధ్య కల్వర్టు పైన ఏర్పడిన గుంతను ఆదివారం గ్రామ పంచాయతీ సిబ్బంది పూడ్చివేశారు. ఆదివారం సాక్షి దినపత్రికలో 'రోడ్డుపై భారీ గుంత' అనే శీర్షికన కథనం రాయడంతో సిబ్బంది స్పందించారు. కల్వర్టుపై ఏర్పడిన గుంతను సర్పంచ్ గుర్రం కిష్టయ్య, కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు దశరథ్, సిద్దు, ఎఫ్‌ఏ సాయిలు, కారోబార్ గోవిందరావు, మారుతి, వెంకటరాం తదితరులు పూడ్చివేశారు.



సాక్షి ఎఫెక్ట్..

ఇంటర్వ్యూ

చంద్రశేఖర్, ఎంపీడీవో, సదాశివనగర్

అంశం : హరితహారం



సదాశివనగర్:

- ఉమ్మడి మండలాలు అయిన సదాశివనగర్, రామారెడ్డిలో హరితహారం కార్యక్రమం కింద ఎన్ని మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు?
- సదాశివనగర్, రామారెడ్డి మండలాల్లో కలిపి 9లక్షల 60వేలు లక్ష్యంగా పెట్టుకున్నాం.
- రెండు మండలాల్లో ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటడం పూర్తి అయింది?
- సదాశివనగర్, రామారెడ్డి మండలాల్లో ఇప్పటి వరకు 5లక్షల 50వేల మొక్కలు నాటడం జరిగింది.
- ఎన్ని గ్రామాల్లో ఇప్పటి వరకు వంద శాతం మొక్కలు నాటారు?
- సదాశివనగర్, మర్కల్, తిర్మన్‌పల్లి, రామారెడ్డి గ్రామాల్లో వంద శాతం మొక్కలు నాటడం పూర్తి అయింది.
- మొక్కల సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
- ప్రస్తుతం వరకు నాటిన మొక్కలు బాగానే ఉన్నాయి. వేసవిలో ఆయా గ్రామాల్లో ఉపాధి కూలీలచే చెట్లకు నీళ్లు పోయిస్తాం.
- హరితహారం కింద మొక్కలు నాటిన కూలీలు ఇప్పటి వరకు డబ్బులు ఎందుకు చెల్లించడం లేదు?
- మొక్కలు నాటిన కూలీలకు సంబంధించిన వివరాలు ఉన్నతాధికారులకు పంపించాం. త్వరలో డబ్బులు వచ్చే అవకాశం ఉంది.